Follow: @ANNTELUGU

05-01-2025

ANN తెలుగు

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 35 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

**పొలిటిక్స్**

## తెలంగాణకు పోలవరం ముప్పు

- అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం ఆదేశం
- నీటిపారుదల శాఖ అధికారులతో రేవంత్ సమీక్ష



02

## చిత్రపరిశ్రమకు రాజకీయ రంగు సరికాదు

- మూలాలు మర్చిపోకూడదు
- చిరంజీవి వల్లే నేను, రామ్ చరణ్ ఇక్కడున్నాం
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



02

## నాంపల్లి కోర్టుకు అల్లు అర్జున్

- బెయిల్ పూచీకత్తు పత్రాల సమర్పణ
- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ఏ11గా అల్లు అర్జున్



02



## స్థానిక ఎన్నికలపై కాంగ్రెస్ గురి

### జిల్లాల పర్యటనలకు పిసిసి చీఫ్ మహేష్ గౌడ్

**హైదరాబాద్, మహా:** స్థానిక ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ గురిపెట్టింది. ఈనెలాఖరులో లేదా ఫిబ్రవరి మొదటివారంలో స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జి దీపాదాస్ మున్షీ తో కలిసి మూడు జిల్లాల పర్యటనకు పిసిసి చీఫ్ షెడ్యూల్ ఖరారు చేశారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా సమావేశం ఈనెల 8న జరగనుండగా, 9న నిజామాబాద్, 10న కరీంనగర్ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల ద్వారా ఆయా జిల్లాల్లో స్థానిక విజయాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందించనున్నారు. త్వరలో పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నిక కూడా ఈ ప్రాంతంలో జరగనుంది. ప్రధానంగా మండలపరిషత్ లు, జిల్లాపరిషత్ లు, గ్రామపంచాయతీ ఎన్నికలపై ఫోకస్ పెట్టనున్నారు. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో ఇన్ ఛార్జి మంత్రులే కీలకంగా ఉన్నారు. కాగా ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి శనివారం పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వరంగల్, కరీంనగర్ కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు పిసిసి చీఫ్ ను శనివారం కలిశారు.

వివరాలు 2లో



## కారుణ్య నియామకాలకు మోక్షం

- పట్టుబట్టి కారుణ్య నియామకాలను సాధించిన సీతక్క
- సీతక్కకు, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన అభ్యర్థులు

వివరాలు 2లో

## హృతిక్ సినిమాలో ఎన్టీఆర్‌తో ఎన్టీఆర్ వార్?

వివరాలు 8లో





## రేవంత్ సర్కార్ త్రిబుల్ ధమాకా

### ఆంక్షల్లేకుండా.. సాగు రైతులందరికీ ఎకరాకు రూ.12 వేల భరోసా

"రాష్ట్ర రైతాంగానికి కొత్త సంవత్సరంలో మంచి జరగాలని, వ్యవసాయాన్ని పండగ చేయాలని రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకున్నాం. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ఎలాంటి షరతులు లేకుండా ప్రతీ ఎకరానికి రైతు భరోసా అందించాలని నిర్ణయించాం. ప్రస్తుతమున్న రూ.10వేల రైతు భరోసాను రూ.12వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందించాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ పథకానికి "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంగా" నామకరణం చేస్తున్నాం.

- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

- భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా
- అర్హులందరికీ రేషన్ కార్డులు.. రిపబ్లిక్ డే నుండి అమలు
- కేబినెట్ నిర్ణయాలు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు 2లో

### పాలమూరు రంగారెడ్డికి జైపాల్ రెడ్డి పేరు

**సింగూరు కెనాల్‌కు రాజనరసింహ పేరు**

పంచాయతీరాజ్ శాఖలో 588 కారుణ్య నియామకాలకు గ్రీన్ సిగ్నల్

కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

02

### బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 79,200 |
| 22 క్యారెట్ | 72,600 |
| సిల్వర్ (కేజీ) | 92,500 |

### స్టాక్ మార్కెట్

| | |
|---|---|
| సెన్సెక్స్ ↗ | 79,223.11 |
| నిఫ్టీ ↗ | 24,004.75 |

### ఈరోజు గుడ్డు ధరలు

| | 1 పీస్ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 5.25 | 157.5 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 5.25 | 157.5 |
| రిటైల్ గుడ్డు ధర | 5.57 | 170.01 |

### ఈరోజు చికెన్ ధరలు

| | చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|---|
| 1 కేజీ రిటైల్ ధర | 180 | 220 | 230 |
| హోల్ సేల్ ధర | 160 | 200 | 210 |



## ఏఎన్ఎన్ తెలుగు న్యూస్ ఛానెల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

- ఖమ్మంలో ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి
- నిజామాబాద్ లో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి..

02

## కేసీఆర్ దేశాన్ని శాసిస్తాడు

### కేసీఆరే మళ్ళీ సీఎం.. అతిశ్వాసంతోనే అసెంబ్లీ ఎన్నికల్లో దెబ్బతిన్నాం

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, మహా:** అతి విశ్వాసం, చిన్న చిన్న తప్పిదాల కారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని, కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా... కాంగ్రెస్ నేతలు ఇంకా కేసీఆర్ పేరే తలుస్తున్నారని విమర్శించారు. పరిపాలన చేయడం చేతకాక... రాష్ట్రం దివాళా తీసిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి పరిపాలన చేతకావడం లేదన్నారు. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బ తిన్నదని అంటున్నారని... కానీ అసలు దెబ్బతిన్నది రేవంత్ రెడ్డి బుర్ర అన్నారు.

మిగతా 2లో



## వాడుక భాషలో 70 శాతం ఆంగ్లపదాలే

### తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన
- మాట్లాడటం, రాయడం ద్వారా భాషను పరిరక్షించుకోగలమన్న కిషన్ రెడ్డి
- తెలుగు భాష కనుమరుగు కాకముందే రక్షించుకోవాలన్న కేంద్రమంత్రి

వివరాలు 2లో





## టీబీఏ అధ్యక్షుడిగా శ్రీధర్‌బాబు

వివరాలు 7లో

## ఏఎన్ఎన్, జనసేన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### భారీగా పాల్గొన్న మహిళలు

**విజేతలకు బహుమతులు అందజేసిన జనసేన నాయకులు**

**భీమిలి, మహా:** నియోజకవర్గంలోని తగరపువలసలో ఫుట్ బాల్ గ్రౌండ్ లో ఏఎన్ఎన్ తెలుగు న్యూస్ ఛానల్, జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీగా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసి సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.

మిగతా 2లో



# కేసీఆర్ దేశాన్ని శాసిస్తాడు

(మొదటిపేజీ తరువాయి)



సిరిసిల్లలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో అర గ్యారంటీ మాత్రమే అమలు అయిందన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వంద శాతం అమలైతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీ సాక్షిగా చెప్పానని గుర్తు చేశారు. కానీ రుణమాఫీ కాలేదన్నారు. సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు రెగ్యులరైజేషన్ కోసం వేచి చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ ఏడాది కాలంలో కల్యాణలక్ష్మి, రైతుబంధు ఇలా ఏ హామీని నెరవేర్చలేదన్నారు. రైతు భరోసా విషయంలో రైతులనే బద్నాం చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కటింగ్ సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు. కోటి ఎకరాలకు నీరు ఇవ్వాల్సి వస్తుందనే కాళేశ్వరం ప్రాజెక్టును బాగు చేయడం లేదని ఆరోపించారు. తప్పు చేస్తే కొట్లాడాల్సిందేనని... ప్రేక్షక పాత్ర వహించొద్దని పార్టీ కేడర్‌కు సూచించారు.

# తెలంగాణకు పోలవరం ముప్పు

## అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం ఆదేశం

### నీటిపారుదల శాఖ అధికారులతో రేవంత్ సమీక్ష

**హైదరాబాద్, మహా:** ఆంధ్రప్రదేశ్లో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణపై పడే ప్రభావంపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఇరిగేషన్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో సమన్వయం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి సూచించారు. 2022లో 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చినప్పుడు భద్రాచలం ముంపునకు గురైనట్లు సీఎంకు నీటిపారుదలశాఖ అధికారులు వివరించారు. ఈ మేరకు పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని కూడా అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్టుపై ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని తెలిపారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని సీఎంకు రేవంత్రెడ్డికి అధికారులు చెప్పారు.

**బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలను తెలపాలి**

బనకచర్లపై ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ అభ్యంతరాలను తెలపాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుతో పాటు కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు. సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబు పోలవరం, అమరావతి నిర్మాణ పనులపై దృష్టి పెట్టారు. ఈ మేరకు ఆగస్టు 2024లో పోలవరం, అమరావతి నిర్మాణ పనులు వేగంగా సాగేందుకు సహకారం అందించాలని ప్రధాని మోదీని చంద్రబాబు కోరారు. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణపై పడే ప్రభావంపై అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు.

# చిత్రపరిశ్రమకు రాజకీయ రంగు సరికాదు

## మూలాలు మర్చిపోకూడదు

### చిరంజీవి వల్లే నేను, రామ్ చరణ్ ఇక్కడున్నాం

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




**రాజమండ్రి, మహా** : చిత్రపరిశ్రమకు రాజకీయ రంగు పులమడం సరికాదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. భారతీయ చిత్ర పరిశ్రమ అభివృద్ధే మన నినాదమని తెలిపారు. "నేను అయినా.. రామ్‌చరణ్ అయినా చిరంజీవి తర్వాతే" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తూర్పు గోదావరిజిల్లా కడియం మండలం వేమగిరి జాతీయ రహదారి పక్కన ఉన్న లేఅవుట్‌లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ "గేమ్ ఛేంజర్" మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ శనివారం జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హాజరయ్యారు. హీరో రామ్ చరణ్, మూవీ టీం ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ ప్రసంగించారు. "మమ్మల్ని గేమ్ చేంజర్లు అనొచ్చు, ఓజీ అనొచ్చు కానీ... ఆ మూలాలు ఒక మారుమూల పల్లెటూరు మొగల్తూరులో ఉన్నాయి. ఇవాళ మీరు కల్యాణ్ బాబు అనండి, ఓజీ అనండి, డిప్యూటీ సీఎం అనండి.... అన్నింటికీ ఆద్యుడు ఆయనే (చిరంజీవి). నేనెప్పుడూ మూలాలు మర్చిపోను. రఘుపతి వెంకయ్య గారిని, దాదాసాహెబ్ ఫాల్కే గారిని మర్చిపోం. ఎన్టీ రామారావు గారిని మర్చిపోలేం. ఎంతో మందితో కూడిన తెలుగు చిత్రపరిశ్రమ కదిలి వచ్చిందంటే అందుకు స్ఫూర్తి అక్కినేని గారు, ఎన్టీఆర్ గారు, ఘట్టమనేని కృష్ణ గారు, శోభన్ బాబు గారు. ఇలా తెలుగు చిత్ర పరిశ్రమ కోసం సర్వశక్తులు ధారపోసిన మహానుభావులందరికీ ఒక నటుడిగానే కాదు, ఏపీ డిప్యూటీ సీఎంగా కూడా నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. ఇవాళ ఇంత పెద్ద ఫంక్షన్ ఇక్కడ జరుపుకుంటున్నామంటే... కూటమి ప్రభుత్వ పెద్ద, ఎంతో అనుభవజ్ఞుడైన నాయకుడు, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులు, ఆయన సహకారం, ఆయన నిరంతర మద్దతు వల్లే. ఆయనకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా. హోంమంత్రి అనిత గారికి, రాష్ట్ర డీజీపీకి, జిల్లా కలెక్టర్ కు, ఎస్పీకి, ఇతర జిల్లా యంత్రాంగానికి ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. వేదికపై ఉన్న శ్రీ కందుల దుర్గేశ్ గారికి కూడా ధన్యవాదాలు" అంటూ పవన్ ప్రసంగించారు.

## డిమాండ్ ఆధారంగానే..

**డిమాండ్, సప్లయ్ ఆధారంగానే టికెట్ ధరల పెంపు ఉంటుందని పవన్ స్పష్టం చేశారు. టికెట్ల రేట్ల పెంపుపై సమాజంలో ఒక అపవాదు ఉందని అన్నారు. టికెట్ల ధరలను ప్రభుత్వం ఊరికే పెంచడం లేదని తేల్చిచెప్పారు. ప్రతీ టికెట్ నుంచి ప్రభుత్వానికి 18శాతం జీఎస్టీ వస్తోందని అన్నారు. ఒక హీరోను ద్వేషించడం తమకు తెలియదని వ్యాఖ్యానించారు. అందరూ బాగుండాలని కోరుకుంటామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మన జాతి ప్రాముఖ్యతను సినిమాల ద్వారా ప్రపంచానికి చూపాలన్నారు. చిత్ర పరిశ్రమలో క్రమశిక్షణ రావాలని చెప్పారు. సినిమా టికెట్ల ధరల పెంపు కోసం హీరోలతో పనిలేదని తెలిపారు. సినీ పరిశ్రమపై తమ ప్రభుత్వానికి గౌరవం ఉందని అన్నారు. సీఎం చంద్రబాబు చిత్ర పరిశ్రమను ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదని పవన్ కల్యాణ్ తెలిపారు.**



# రేవంత్ సర్కార్ త్రిబుల్ ధమాకా

**హైదరాబాద్, మహా:** తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ త్రిబుల్ ధమాకా ప్రకటించింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. రైతు భరోసా, రైతు కూలీలకు ఆర్థిక సాయంతో పాటు కొత్త రేషన్ కార్డుల జారీ అంశాలపై చర్చించిన కేబినెట్.. కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేబినెట్ భేటీ అనంతరం.. నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వెల్లడించారు. రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసా పథకం అమలు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపినట్టు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఒక్క ఎకరానికి రైతు భరోసా కింద రూ.12 వేలు ఇవ్వనున్నట్టు రేవంత్ రెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వం రూ.10 వేలు ఇచ్చిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.12 వేలు ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. అయితే.. ప్రభుత్వ ఆర్థిక స్థితిగతుల దృష్ట్యా రైతు భరోసా కింద ప్రస్తుతం రూ.12 వేలు ఇస్తున్నామని.. రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే.. గత ప్రభుత్వంలో రైతు బంధు ఇచ్చిన భూముల్లో.. రియల్ ఎస్టేట్‌గా మారిన స్థలాలు, గుట్టలు, రోడ్లకు రైతు భరోసా ఇచ్చేది లేదని రేవంత్ రెడ్డి తేల్చేశారు. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు.

**భూమిలేని పేదలకు రూ.12వేల సాయం**

భూమి భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి రూ.12 వేల సాయం అందించనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ రెండు పథకాలతో పాటు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీకి కూడా కేబినెట్ ఆమోదం తెలిపిందని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మూడు పథకాలు కూడా జనవరి 26 నుంచి అమల్లోకి వస్తాయని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**రేషన్ కార్డులు జారీ**

రేషన్ కార్డులు లేని వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. జనవరి 26, 2025 నుంచి ఈ పథకాలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. రాజ్యాంగం అమలు జరిగి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ పథకాలు అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నామని రేవంత్ రెడ్డి వివరించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు (మైనింగ్, కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రహదారులు, నివాస, పారిశ్రామిక, వాణిజ్యఅవసరాలకు ఉపయోగించే భూములు, నాలా కన్వర్టెడ్ భూములు, వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వం సేకరించిన భూములకు) రైతు భరోసా వర్తించదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# పాలమూరు రంగారెడ్డికి జైపాల్ రెడ్డి పేరు

## సింగూరు కెనాల్‌కు రాజనరసింహ పేరు

### పంచాయతీరాజ్ శాఖలో 588 కారుణ్య నియామకాలకు గ్రీన్ సిగ్నల్

### కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

**హైదరాబాద్, మహా:** తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు ఉత్తమ పార్లమెంటేరియన్ గా ప్రశంసలందుకుని, జాతీయ రాజకీయాల్లో కీలక భూమిక పోషించిన పాలమూరు బిడ్డ సూదిని జైపాల్ రెడ్డి పేరు పెట్టాలని నిర్ణయించారు. సింగూరు కెనాల్‌కు రాజనర్సింహ పేరు పెట్టాలని తీర్మానించారు. పంచాయతీరాజ్ శాఖలో 588 కారుణ్య నియామకాలకు సంబంధించి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు కీలకనిర్ణయాలు తీసుకున్నారు. మూడుగంటలకు పైగా కేబినెట్ సమావేశం జరిగింది.

# రైతులు ముందుకు రావాలి

## బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**నిజామాబాద్, మహా:** నిజాంషుగర్ ఫ్యాక్టరీని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా లే ఆఫ్ చేసిందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. చెరుకు రైతులకు అవగాహన సదస్సు శనివారం జరిగింది. ఈ సదస్సులో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఫ్యాక్టరీ తెరిపించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. చెరుకు పండించేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణపై అనుమానాలు, అపోహలు వద్దని చెప్పారు. ఫ్యాక్టరీ నడవాలంటే 6 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు అవసరమని తెలిపారు. రెండు నెలల్లో మరమ్మత్తులు పూర్తి చేస్తామన్నారు. అవసరమైతే మరో చోటకు ఫ్యాక్టరీని తరలిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు.



# కారుణ్య నియామకాలకు మోక్షం

**హైదరాబాద్, మహా :** పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖలో ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న కారుణ్య నియామకాలకు తెలంగాణ క్యాబినెట్ శనివారం నాడు ఆమోదం తెలిపింది. మొత్తం 588 కారుణ్య నియామకాలకు క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. PR& RD శాఖలో పనిచేస్తున్న 588 మంది సిబ్బంది అనారోగ్య, ఇతర సమస్యలతో మరణించారు. వారి మరణంతో కుటుంబం ఆగమ్ కావొద్దని మానవతా దృక్పథంతో కారుణ్య నియామకాలు చేపడతారు. అయితే PR& RD శాఖలో ఎంతోకాలంగా ఈ కారుణ్య అమ్మకాలు పెండింగ్లో ఉన్నాయి. గత ప్రభుత్వం కాలనీ నియామకాలపై నిర్లక్ష్యం చూపింది. ఆశావాహులు సీఎం సీతక్కను కలిసి కారుణ్య నియామకాల ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సీతక్కకు గతంలో విజ్ఞప్తి చేశారు. వారి పరిస్థితిని అర్థం చేసుకున్న సీతక్క.. పెద్ద మనసుతో ఆర్థిక శాఖ, సీఎం ను ఒప్పించి కారుణ్య నియామకాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా కృషి చేశారు. కారుణ్య నియామకాలకు ఆటంకంగా వున్న సాంకేతిక న్యాయపరమైన చిక్కుముల్లను అధిగమించేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నారు. దీంతో ఎట్టకేలకు పంచాయతీరాజ్ శాఖలో కారుణ్య నియామకాలకు మోక్షం దక్కింది. పట్టుబట్టి కారుణ్య నియామకాలు సాధించిపెట్టిన మంత్రి సీతక్కకు ఈ సందర్భంగా కారుణ్య లో చేరబోతున్న దయచేసి అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా తమ సమస్యకు పరిష్కారం చూపిన ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# ఏఎన్ఎన్ తెలుగు న్యూస్ ఛానెల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

## ఖమ్మంలో ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### నిజామాబాద్ లో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి..



**హైదరాబాద్, మహా:** ఇరు తెలుగు రాష్ట్రాల్లో భారీ ప్రజాదరణ ఉన్న ప్రముఖ ఏఎన్ఎన్ తెలుగు న్యూస్ ఛానెల్ నూతన 2025 క్యాలెండర్ ను పలువురు ప్రముఖులు శనివారం ఆవిష్కరించారు. ఖమ్మంలో ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డితో కలిసి నూతన క్యాలెండర్ ను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏఎన్ఎన్ తెలుగు న్యూస్ ఛానెల్ యాజమాన్యానికి, సిబ్బందికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన క్యాలెండర్ బాగుందంటూ ప్రశంసించారు. వెనువెంటనే వార్తలను అందిస్తున్నారంటూ అభినందించారు. భవిష్యత్ లో కూడా ప్రజల పక్షాన నిలిచి, ప్రజలకు.. ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని సూచించారు.

**నిజామాబాద్‌లో...**

నిజామాబాద్ జిల్లాలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఏఎన్ఎన్ తెలుగు న్యూస్ ఛానెల్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ప్రత్యేక వార్తా కథనాలతో ప్రత్యేకంగా నిలుస్తున్నారంటూ ఆయన అభినందనలు తెలిపారు. నూతన సంవత్సరంలో కూడా వినూత్న రీతిలో వార్తలను అందిస్తూ ప్రజలకు మరింతగా చేరువవ్వాలని ఆకాంక్షించారు. అదేవిధంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కూడా ఏఎన్ఎన్ నూతన క్యాలెండర్ 2025ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏఎన్ఎన్ తెలుగు న్యూస్ ఛానల్ యాజమాన్యానికి, సిబ్బంది న్యూ ఇయర్ విషెస్ తెలియజేశారు.



# విశాఖ ఉక్కుపై కేంద్రం క్లారిటీ ఇవ్వాలి

## అప్పుడే మోదీ విశాఖలో అడుగుపెట్టాలి

## వైఎస్ షర్మిల డిమాండ్

**ఏపీ:** కేంద్ర ప్రభుత్వంపై ఆ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కుతో కేంద్రం ఇంకా చెలగాటం ఆడుతూనే ఉందంటూ ఆమె విమర్శించారు. ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేసే కుట్రలకు ఆజ్యం పోస్తూనే ఉందని మండిపడ్డారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేదని కేంద్రం తక్షణమే క్లారిటీ ఇవ్వాలన్నారు. దీనిపై ఈ నెల 8న విశాఖ పర్యటనకు వస్తున్న ప్రధాని మోదీ, కూటమి పార్టీ నాయకులు క్లారిటీ ఇవ్వాలంటూ ఆమె డిమాండ్ చేశారు. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న స్టీల్ ప్లాంట్ ను గట్టెక్కించేందుకు సుమారు రూ. 20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని కూడా ప్రకటించాలన్నారు. అదేవిధంగా సొంత గనులను కేటాయించాలన్నారు. గత 1400 రోజులు కార్మికులు ఆందోళనలు చేస్తున్నారని, అయినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదంటూ ఆమె సీరియస్ అయ్యారు. స్టీల్ ప్లాంట్ భవిష్యత్‌పై నిర్ణయం ప్రకటించిన తరువాతే ప్రధాని మోదీ విశాఖలో అడుగుపెట్టాలన్నారు.



# నాంపల్లి కోర్టుకు అల్లు అర్జున్

**హైదరాబాద్, మహా:** సినీ నటుడు అల్లు అర్జున్ శనివారం మధ్యాహ్నం నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. నాంపల్లి కోర్టులో బెయిల్ పూచీకత్తు పత్రాలను న్యాయమూర్తికి సమర్పించారు. ఆ తర్వాత అక్కడి నుంచి నేరుగా తన ఇంటికి వెళ్లారు. తన మామ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి ఆయన నాంపల్లి కోర్టుకు వచ్చారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ ఏ11గా ఉన్నారు. గత నెలలో పుష్ప2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందారు. ఆమె కొడుకు తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్‌లోని కిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ కేసుకు సంబంధించి చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత హైకోర్టు ఆయనకు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. నిన్న నాంపల్లి కోర్టు షరతులతో కూడిన పూర్తిస్థాయి బెయిల్ ఇచ్చింది. రూ.50 వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. సాక్షులను ప్రభావితం చేయవద్దని, కేసును ప్రభావితం చేసేలా వ్యాఖ్యలు చేయవద్దని షరతులు విధించింది. రెండు నెలల పాటు ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసుల ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. ఈ క్రమంలో నాంపల్లి కోర్టుకు వచ్చిన అల్లు అర్జున్ పూచీకత్తు పత్రాలు సమర్పించారు.



# కుంభమేళలో శ్రీవారి నమూనా ఆలయం

## వివరాలు వెల్లడించిన టీటీడీ చైర్మన్

**ఏపీ:** మహాకుంభ మేళలో శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. యూపీలోని ప్రయాగ్ రాజ్ లో ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరగనున్న మహాకుంభ మేళ నేపథ్యంలో సెక్టార్ 6 లో వాసుకి ఆలయం ప్రక్కన శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఏర్పాట్లు చేసేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. రామచంద్ర పుష్కరిణి వద్ద శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. భక్తులు శ్రీవారిని దర్శించుకునేలా శ్రీవారి నమూనా ఆలయాన్ని కుంభమేళాలో నిర్మిస్తున్నామన్నారు. తిరుమల తరహాలో శ్రీవారి కల్యాణోత్సవాలు, చక్రస్నానం తదితర కైంకర్యాలు చేపడుతామన్నారు. మహాకుంభ మేళకు సంబంధించి ప్రధాన రోజులలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉండడంతో ముందస్తుగానే కార్యాచరణ సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఎస్వీబీసీ ఛానెల్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రత్యక్ష ప్రసారాలు అందిస్తామన్నారు.

# 4 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ విస్తరణ

- ఆయిల్ ఫామ్ గెలకు కనీస మద్దతు ధర ఇవ్వాలి
- కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు మంత్రి తుమ్మల వినతి



**ఢిల్లీ, మహా :** పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అన్ని రాష్ట్రాల వ్యవసాయశాఖ మంత్రులతో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల హాజరయ్యారు. 53,617 మెట్రిక్ టన్నుల సోయా సేకరించినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... వచ్చే ఐదేళ్లలో 4లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ విస్తరణ చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని అన్నారు. పసుపు, మిర్చి పంటకు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. రైతులకు పరిహారం చెల్లించేలా విత్తన చట్టసవరణ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.

**వాడుక భాషలో 70 శాతం ఆంగ్లపదాలే**

# తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన**

**మాట్లాడటం, రాయడం ద్వారా భాషను పరిరక్షించుకోగలమన్న కిషన్ రెడ్డి**

**తెలుగు భాష కనుమరుగు కాకముందే రక్షించుకోవాలన్న కేంద్రమంత్రి**

**హైదరాబాద్, మహా:** వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉందని, 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయని, మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కొనసాగుతున్న ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమన్నారు. పిల్లలతో నిత్యం బాలసాహిత్యం చదివించాలన్నారు. తెలుగు భాష కనుమరుగు కాకముందే రక్షించుకోవాలన్నారు. తెలుగు భాషను బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలన్నారు. పాలన, అధికార వ్యవహారాలు తెలుగు భాషలో జరగాలని సూచించారు. ప్రాథమిక స్థాయి వరకు విద్య కూడా తెలుగులో ఉండాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ప్రాంతీయ భాషల పరిరక్షణకు పెద్దల సహకారం అవసరమన్నారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు



తెలుగులో ఉండాలని, కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులోనే ఉండాలన్నారు. వికీపీడియాలో తెలుగు వ్యాసాలు రోజురోజుకు పెరుగుతున్నట్లు చెప్పారు. కథలు, వ్యాసాలు ఆడియోల రూపంలో అందుబాటులో ఉన్నాయన్నారు. తెలుగు భాషను డిజిటల్ విభాగంలోనూ క్రోడీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగం పరంగానూ మాతృభాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలన్నారు.

# రైతులు ముందుకు రావాలి

**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**నిజామాబాద్, మహా:** నిజాంషుగర్ ఫ్యాక్టరీని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా లే ఆఫ్ చేసిందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. చెరుకు రైతులకు అవగాహన సదస్సు శనివారం జరిగింది. ఈ సదస్సులో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఫ్యాక్టరీ తెరిపించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. చెరుకు పండించేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణపై అనుమానాలు, అపోహలు వద్దని చెప్పారు. ఫ్యాక్టరీ నడవాలంటే 6 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు అవసరమని తెలిపారు. రెండు నెలల్లో మరమ్మత్తులు పూర్తి చేస్తామన్నారు. అవసరమైతే మరో చోటకు ఫ్యాక్టరీని తరలిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు.



# ఏఎన్ఎన్ తెలుగు న్యూస్ ఛానల్, జనసేన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





(మొదటిపేజీ తరువాయి)

ఈ ముగ్గుల పోటీలను 1వ వార్డు జనసేన అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలకు భీమిలి జనసేన ఇంచార్జి పంచకర్ల సందీప్, టీడీపీ ఇంచార్జి కోరాడ రాజబాబులు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. కోలాటాల మధ్య వారికి స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున మహిళలు ముగ్గులు వేసేందుకు ఆశక్తి చూపించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. పూర్వీకుల నుండి వస్తున్న సంప్రదాయలు మరుగున పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో జనసేన తరపున సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ముగ్గుల పోటీలు, కోలాటాలు నిర్వహించడం సంతోషకర విషయమన్నారు. మహిళల భద్రతే లక్ష్యంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని గుర్తుచేశారు. తగరపువలసలో మహిళలకు ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనా సరే జనసేన పార్టీ దృష్టికి తీసుకురావాలని కోరారు. వెంటనే ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వివరించారు. అనంతరం రాజబాబు మాట్లాడుతూ గతంలో సంక్రాంతి అంటే ముగ్గుల పోటీలు, సంస్కృతి, సంప్రదాయాలతో చేసుకొనేవారని.. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. అలాంటి వాతావరణంను మళ్లీ తగారపువలసలో తీసుకురావడం ఆనందంగా ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. రానున్న రోజుల్లో ఆ పథకం అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు సన్నాహాలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులను అందజేశారు. సంక్రాంతి ముగ్గుల పోటీలో పాల్గొనేందుకు వచ్చిన మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు , ప్రత్యేక ఆహ్వానితురాలు కన్నా హేమ దుర్గతోపాటు తదితరులు పాల్గొన్నారు.







## పాదయాత్రలో మాటిచ్చి, చివరకు మోసం చేశారు

**కూటమి హయాంలో పోలవరం నిర్వాసితులకు న్యాయం**

**ఏపీ మంత్రి నిమ్మల రామ్మోహన్ నాయుడు**

**ఏపీ:** వైసీపీ హయాంలో పోలవరం విధ్వంసానికి గురైందంటూ మంత్రి నిమ్మల రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరం నిర్వాసితులకు న్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా పోలవరం నిర్వాసితుల అకౌంట్లో డబ్బులను జమ చేసిందని ఆయన పేర్కొన్నారు. కానీ, జగన్ హయాంలో మాత్రం వారికి మొండి చేయి చూపారన్నారు. జగన్ పాదయాత్ర చేసినప్పుడు వారికి న్యాయం చేస్తామంటూ, వారికి రూ. 10 లక్షల పరిహారం అందిస్తామంటూ హామీ ఇచ్చారని, కానీ, వైసీపీ హయాంలో వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. పోలవరాన్ని కేంద్ర సహాయంతో నిర్దేశిత సమయంలో పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు.



## ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం

**దంపతులు మృతి**

**ఏపీ, మహా:** నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దంపతులిద్దరూ దుర్మరణం చెందారు. సంగం మండలం వెంగారెడ్డిపాలెం జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొంది. దీంతో ఆటోలో ఉన్న భర్త అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడ్డ భార్యను ఆసుపత్రిలో తరలించారు. చికిత్సపొందుతూ ఆమె మృతిచెందిందంటూ పోలీసులు తెలిపారు. ఆటోలో ఉన్న మరికొందరికీ స్వల్ప గాయాలయ్యాయి. కాగా, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించినట్లు వారు పేర్కొన్నారు.

## ఖరీఫ్, రబీ అయిపోయాయి... రైతు భరోసా ఏదీ?

**అమ్మ ఒడి పథకం అమలు చేయాలి.. చంద్రబాబును నిలదీసిన జగన్ మోహన్ రెడ్డి**

**ఏపీ:** సూపర్ సిక్స్ హామీల అమలుపై సీఎం చంద్రబాబును మాజీ సీఎం జగన్ నిలదీశారు. హామీలను అమలు చేయకుండా బరితెగింపునకు పాల్పడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. మేనిఫెస్టోను నిర్లక్ష్యం చేస్తూ లక్షలాది మంది రైతులను, తల్లులు, పిల్లలకు ద్రోహం చేస్తున్నారంటూ మండిపడ్డారు. కూటమి పార్టీలు అధికారంలోకి వస్తే తల్లికి వందనం అని, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఏడాదికి రూ. 15వేలు చొప్పున ఇస్తామని చెప్పి చివరకు చేతులెత్తేశారన్నారు. ఇంతకన్నా మోసం, పచ్చి దగా ఏమైనా ఉంటుందా? అని నిలదీశారు. ప్రజలకు మీరు చేసిన వాగ్దానం, మీరు చెప్పిన మాటలు ఆడియో, వీడియోల రూపంలో సాక్ష్యాధారాలుగా ప్రతిఒక్కరి సెల్‌ఫోన్‌లో ఉన్నాయని ఆయన అన్నారు.

తమ హయాంలో 44.48 లక్షల మంది తల్లులకు, దాదాపు 84 లక్షల మంది పిల్లలకు, రూ. 26,067 కోట్ల వరకు అందించి, విజయవంతంగా అమలుచేసిన అమ్మ ఒడి పథకాన్ని ఆపేశారని ఆయన పేర్కొన్నారు. మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేయడం, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం మీకు అలవాటుగా మారిపోయిందంటూ కూటమి ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ఈ పరిస్థితులను చూస్తుంటే రైతు భరోసా తీరు కూడా అలాగే కనబడుతుందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్, రబీ రెండు సీజన్లు అయిపోతున్నా రైతు భరోసా ఇవ్వడంలేదన్నారు. ఇప్పటివరకూ రైతులకు పెట్టుబడి సహాయం కింద ఒక్కపైసా కూడా ఇవ్వలేదన్నారు. కేంద్రం ఇచ్చేది కాకుండా ఏడాదికి రూ. 20 వేలు ఇస్తామన్నారు. ఇప్పుడు ఖరీఫ్ అయిపోయింది, రబీ కూడా అయిపోయింది... కానీ, మీ రైతు భరోసా ఏదీ? అంటూ ఆయన ప్రశ్నించారు. ఇన్ని కేబినెట్ మీటింగ్‌లు పెట్టుకున్నా, ఎప్పుడు ఇస్తామో చెప్పడంలేదు. ఇది రైతులను నిలువెల్లా మోసం చేయడం కాదా? అంటూ నిలదీశారు. రైతులకు పెట్టుబడి సహాయం లేదు, కనీస మద్దతు ధర కూడా అందడంలేదన్నారు. దీనికి తోడు ఉన్న ఉచిత పంటలబీమాను కూడా రద్దు చేశారంటూ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్బీకేలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. తల్లికి వందనం, రైతులకు పెట్టుబడి సాయం, ప్రతి మహిళకూ రూ. 18 వేలు , నిరుద్యోగభృతి ఎందుకివ్వడం లేదని చంద్రబాబును జగన్ ప్రశ్నించారు. కూటమి హయాంలో ప్రతి అడుగులోనూ స్కాంలేనని, ఇసుకను వదలడంలేదు, మద్యాన్ని వదలడంలేదంటూ ఆయన విమర్శించారు. ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వైసీపీ ప్రజల పక్షాన నిలబడి, ప్రజలకు మీరు ఇచ్చిన వాగ్దానాల అమలుకోసం పోరాటం చేస్తామంటూ హెచ్చరించారు.



# చేతగానప్పుడు.. వాగ్దానాలు చేయొద్దు

**వైసీపీ అధికార ప్రతినిధి ఆరె శ్యామల**

**ఏపీ:** సీఎం చంద్రబాబు ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారంటూ వైసీపీ అధికార ప్రతినిధి ఆరె శ్యామల విమర్శించారు. మహిళలకు ఎన్నో పథకాలను అమలు చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రజలకు చంద్రబాబు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. మహిళలకు దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలు ఏమయ్యాయో చెప్పాలని నిలదీశారు. నమ్మించి, మాటిచ్చి ప్రజలను చంద్రబాబు మోసం చేశారని విమర్శించారు. ఏరు దాటాక తెప్ప తగలేయడం బాబుకు అలవాటే అంటూ ఆమె ఎద్దేవా చేశారు. చేతగానప్పుడు.. చేయలేనప్పుడు.. శుష్క వాగ్దానాలు చేయకూడదని శ్యామల హితవు పలికారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను చంద్రబాబు మోసం చేశారన్నారు. ఇదేనా నీ సంతకం విలువ? అంటూ ఆమె ప్రశ్నించారు. మహిళలను మోసం చేసినందుకు చంద్రబాబుపై 420 కేసు నమోదు చేయాలన్నారు. హామీలు మాత్రం జనాల్లో ఇచ్చి.. పథకాలను ఇవ్వలేకపోతున్నామని నాలుగు గోడల మధ్య ఎందుకు చెబుతున్నారంటూ ప్రశ్నించారు. తల్లికి వందనం పేరు చెప్పి జగన్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అమ్మ ఒడి పథకాన్ని కూడా ఆపేశారని విమర్శించారు. తల్లికి వందనం ఇవ్వట్లేదని టీడీపీ నేతలు జనాల్లోకి వచ్చి చెప్పాలంటూ సవాల్ విసిరారు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని నారా లోకేశ్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తూ ఎన్ని ఉద్యోగాలు ఇస్తారో కాదు కదా.. కనీసం జాబ్ క్యాలెండర్ ఎప్పుడు ప్రకటిస్తారనే విషయాన్ని చెప్పాలన్నారు. హామీలు అమలు చేయనందుకు కూటమి నేతలు ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. జగన్ ఇప్పుడు సీఎంగా ఉండి ఉంటే బాగుండేదని ప్రతి ఒక్కరూ అనుకుంటున్నారని అన్నారు. కూటమి నాయకులు ఇచ్చిన హామీల అమలుపై వైసీపీ పోరాటం చేస్తుందన్నారు. ఎన్నికల ముందు సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామంటూ చంద్రబాబు అంటే ప్రజలకేమో అని అనుకున్నామని.. కానీ ఆయన సొంతంగా సంపద సృష్టించుకోవడం అని ఇప్పుడే తెలిసిందంటూ ఆమె పేర్కొన్నారు.



## ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. అయితే మీ లివర్ ప్రమాదంలో పడిందని అర్థం..!

మన శరీరంలో అంతర్గతంగా ఉండే అవయవాల్లో లివర్ కూడా ఒకటి. ఇది సుమారుగా 800కు పైగా జీవక్రియలను నిర్వహిస్తుందని వైద్యులు చెబుతున్నారు. మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేస్తుంది. మనకు శక్తి అందేలా చూస్తుంది. శరీరంలోని కొవ్వును కరిగిస్తుంది. వ్యర్థాలను బయటకు పంపుతుంది. అయితే ప్రస్తుతం చాలా మంది లివర్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. చిన్న వయస్సులో ఉన్నవారికి కూడా ఫ్యాటీ లివర్ సమస్య వస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే లివర్‌లో కొవ్వు చేరినా, ఇతర కారణాల వల్ల లివర్ డ్యామేజ్ అయినా మన శరీరం మనకు పలు సూచనలను తెలియజేస్తుంది. ఆ లక్షణాలను బట్టి మన లివర్ పాడైందని అర్థం చేసుకోవాలి. ఇక లివర్ డ్యామేజ్ అయినప్పుడు మన శరీరం ఎలాంటి సంకేతాలను చూపిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**పాదాల వాపులు..**

లివర్ పనితీరు సరిగ్గా లేనప్పుడు శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతుంటాయి. ముఖ్యంగా అవయవాల్లో నీరు చేరుతుంది. దీంతో శరీరం వాపులకు లోనవుతుంది. కాళ్లలో, పాదాల్లో వాపులు వస్తాయి. మడమల దగ్గర వాపులు కనిపిస్తాయి. వేలితో నొక్కితే చర్మం లోపలికి పోతుంది. ఈ లక్షణం గనక కనిపిస్తుందంటే లివర్ పాడైందని అర్థం చేసుకోవాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. అలాగే లివర్ డ్యామేజ్ అయిన వారికి పచ్చ కామెర్లు వస్తాయి. దీంతో చర్మం, కళ్లు పసుపు రంగులోకి మారుతాయి. అయితే కామెర్లు వచ్చినంత మాత్రాన లివర్ డ్యామేజ్ అయిందని కాదు. కానీ కామెర్లు కనిపిస్తే మాత్రం అజాగ్రత్త చేయకూడదు. అది లివర్ డ్యామేజ్‌కు సూచన కూడా అయి ఉండవచ్చు. కనుక ఈ లక్షణం కనిపించినా కూడా అనుమానించాల్సిందే.



**చర్మం కాంతిలో మార్పు..**

లివర్ డ్యామేజ్ అయినప్పుడు లేదా లివర్‌లో కొవ్వు పేరుకుపోయినప్పుడు చర్మం మెరిసినట్లు కనిపిస్తుంది. శరీరంలోని వ్యర్థాలను లివర్ బయటకు పంపలేదు. అందువల్ల చర్మం అలా కనిపిస్తుంది. ఈ లక్షణం కనిపిస్తున్నా కూడా జాగ్రత్త పడండి. అదేవిధంగా లివర్ డ్యామేజ్ అయితే కాళ్లలో రక్తనాళాలు సాలె పురుగుల మాదిరిగా బయటకు కనిపిస్తాయి. ఇక శరీరంలో ఏ భాగంలో అయినా సరే సులభంగా గాయాలు అవుతున్నా, తరచూ దురద వచ్చి దద్దుర్లు కనిపిస్తున్నా లివర్ డ్యామేజ్ అయిందని అర్థం చేసుకోవాలి. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నవారిలో సైతం ఇలాంటి లక్షణాలే కనిపిస్తాయి.

**గోళ్ల రంగు..**

లివర్‌లో ఏదైనా సమస్య ఉంటే గోళ్లు కూడా రంగు మారుతాయి. గోళ్ల మీద తెలుపు రంగు మచ్చలను గమనించవచ్చు. లేదా గోళ్లు పసుపు రంగులోకి మారిపోతాయి. అలాగే నడుస్తున్నప్పుడు కాళ్లలో అసౌకర్యంగా ఉంటుంది. సరిగ్గా నడవలేకపోతుంటారు. ఈ లక్షణాలు ఎవరిలో అయినా ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. లివర్‌కు సంబంధించిన అన్ని పరీక్షలను చేయించుకోవాలి. దీంతో లివర్ సరిగ్గా పనిచేస్తుందిలేనిదీ తేలిపోతుంది. ఫలితంగా ఏదైనా సమస్య ఉంటే వెంటనే చికిత్స తీసుకోవచ్చు. దీని వల్ల లివర్ పూర్తిగా దెబ్బతినకుండా ఉంటుంది. ప్రాణాంతకం కాకుండా ముందుగానే మనల్ని మనం రక్షించుకోవచ్చు.

వస్తోంది..
సరికొత్తగా...

విభిన్న శీర్షికలు... సంచలన కథనాలు...

EPAPER.MAHAADAILY.COM



మహా పత్రిక

దమ్మున్న వార్తల వేదిక

రంగు పూసుకున్న పత్రిక కాదు.. రాజీలేని పత్రిక



FOLLOW: @MAHAADAILY

# సిరిచల్మలో 'పోలీసులు మీ కోసం'

## రిమ్స్ డాక్టర్లచే మెడికల్ క్యాంప్

### 2000 దుప్పట్ల పంపిణీ



**ఆదిలాబాద్, మహా:** ఆదివాసీలు, మారుమూల గ్రామాల ప్రజలు అభివృద్ధి చెంది, ఆరోగ్యాలను కాపాడుకుంటూ ఉండాలనే సదుద్దేశంతో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో 'పోలీసులు మీ కోసం' కార్యక్రమంలో భాగంగా ఇచ్చోడ మండలంలోని సిరిచల్మ గ్రామం నందు మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. అదేవిధంగా 2000 దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు సాంప్రదాయ డప్పు వాయిద్యాల నడుమ జిల్లా ఎస్పీకి, ఉట్నూర్ ఏఎస్పీకి సాదరంగా ఆహ్వానం పలికారు. అంబేద్కర్ కొమరం భీం విగ్రహాలకు పూలమాలలను వేసి నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందజేసి ప్రోత్సహించారు. పోలీసు కళాజాత బృందంచే గంజాయి వల్ల కలుగు అనార్థాలు, గంజాయి వల్ల యువతపై ప్రభావాలు, రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి చేసే జాగ్రత్తలు, ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ బారిన మోసపోకుండా జాగ్రత్త, తదితర అంశాలపై పాట రూపంలో కళలను ప్రదర్శిస్తూ ప్రజలకు అర్థమయ్యే విధంగా గోండి భాషలో వివరించి అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ గంజాయి యువత యొక్క భవిష్యత్తును నాశనం చేస్తుందని, గంజాయి పండించడం వల్ల ప్రభుత్వ ప్రయోజనాలు లభించవని తెలియజేశారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను సేవించడం ద్వారా



సమాజంలోని చెడును ప్రారంభించడం జరుగుతుందని, దానిని అరికట్టడానికి తల్లిదండ్రులు, పెద్దలు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా ఆదివాసి ప్రజలు మారుమూల గ్రామ ప్రజలు వైద్య సేవలను విరివిగా వినియోగించుకుంటూ ఆరోగ్యంగా జీవించాలని కోరుకున్నారు. ఎలాంటి సమస్యలకైనా ప్రభుత్వ అందించే వైద్యశాలలను సంప్రదించి చికిత్స తీసుకొని వ్యాధిని నయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఏఎస్పీ కాజల్, మాజీ ఉట్నూర్ డీఎస్పీ సీహెచ్ నాగేందర్, సైబర్ క్రైమ్ డీఎస్పీ హసిబిల్లా, ఇచ్చోడ సీఐ భీమేష్, ఇచ్చోడ ఎస్సై ఏ తిరుపతి, ఎస్ఐలు శ్రీకాంత్, మహేందర్, రోటరీ క్లబ్ సభ్యులు అనిత, చైత్ర, ఫణిందర్, ఇచ్చోడ, సిరికొండ గ్రామ ప్రజలు, వైద్య బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# సంస్కృతీ సంప్రదాయాలను మరవద్దు

## కంది మౌనా శ్రీనివాస రెడ్డి

### ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరు..విజేతలను అభినందించి నగదు బహుతులు అందజేత

**ఆదిలాబాద్, మహా:** తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టేలా మన పండుగల ప్రాముఖ్యతను తెలియజేసేలా ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయడం సంతోషకరమంటూ కేఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, కంది శ్రీనివాసరెడ్డి సతీమణి, ముగ్గుల పోటీల స్పాన్సరర్ కంది మౌనా శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్వాహకులు పూల బొకేతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. ముఖ్యంగా చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉన్నత చదువులతో ఆర్థికంగా ఎదగడానికి వీలుంటుందన్నారు. తమది కూడా దిగువ మధ్య తరగతి కుటుంబమేనని, ఉన్నత చదువులతో కష్టపడి ఈ స్థితికి వచ్చినట్టు తెలిపారు. ఇప్పటికే కంది శ్రీనివాస రెడ్డి ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దాంతో పాటే ఇలాంటి మంచి





కార్యక్రమాలకు కూడా తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. మనం సంపాదించే దాంట్లో కొంత సమాజానికి కేటాయించాలన్నారు. తమ సంపాదనలో సగం కేఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల కోసం వినియోగిస్తున్నామన్నారు. ఆధునిక యుగంలో పండుగలు, సంస్కృతీ సంప్రదాయాలను మరిచి పోతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మనం జరుపుకునే ప్రతీ పండుగలో సంప్రదాయంతో పాటు సైన్స్ కూడా దాగుందన్నారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్న అందరినీ ఆమె అభినందించారు. పోటీ అన్నప్పుడు గెలుపోటములుంటాయని, ఓడినవారు నిరుత్సాహపడకుండా తిరిగి గెలుపు కోసం ప్రయత్నించాలన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన స్ఫూర్తి, అశ్విని, రాణిలకు ప్రత్యేక అభినందనలు తెలిపి నగదు బహుమతులను అందజేశారు. అదేవిధంగా నాల్గొవ బహుమతితోపాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కన్సోలేషన్ బహుమతులు అందించారు. ఈ పోటీలకు డీఆర్డీఏ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ హేమలత, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వనజ, ప్రధాన కార్యదర్శి ప్రమీల న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, బండారి దేవన్న, శ్రీలేఖ ఆదివాసీ, ఉమామహేశ్వరి, గంగామణి, రమ, ఖయ్యూం, మానె శంకర్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనానికి పాల్పడ్డ మైనర్ బాలుడు

### సీసీ పుటేజీ ఆధారంగా గుర్తింపు.. రూ. 10 వేల నగదు స్వాధీనం

**ఆదిలాబాద్, మహా:** బోథ్ మండల కేంద్రంలోని ఓ ఇంట్లోకి ఓ మైనర్ బాలుడు అక్రమంగా చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు ఎస్సై ఎల్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన తెలిపినదాని ప్రకారం.. బోథ్ బస్టాండ్ సమీపంలోని సూర్యవంశీ ఉలాజి అనే వ్యక్తి ఈ నెల 2న తన ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్లాడు. కాగా, మధ్యాహ్నం 3 గంటల సమయంలో పొలం పనులు ముగించుకొని ఇంటికి రాగా ఇంటి తాళం పగలగొట్టి ఉంది. తన ప్యాంటు జేబులో ఉంచిన రూ. 10 వేల నగదు సైతం లేకపోవడంతో దొంగతనం జరిగిందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఇంటిపై అమర్చిన సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా దొంగతనానికి పాల్పడిన బాలుడిని గుర్తించారు. ఆ మైనర్ బాలుడిని నుంచి రూ. 10 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు




**నిర్మల్, మహా:** రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని పాత్రికేయ సంఘ భవనంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల ఆరవ తేదీన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్లమెంటరీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడమ బొజ్జు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలపై విశ్లేషణ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, నాందేడపు చిన్ను తదితరులున్నారు.

# కొత్తపేట నివాసి జానారెడ్డికి డాక్టరేట్



**ఎల్బీనగర్, జనవరి 4, మహా:** గణిత శాస్త్రంలో "నాన్‌న్యూటోనియన్ ఫ్లూయిడ్ ఫ్లో ప్రాబ్లమ్స్ ఓవర్ ఎ స్ట్రెచింగ్ షీట్ ఇన్ ప్రజెన్స్ ఆఫ్ మాగ్నటిక్ ఫీల్డ్" అను అంశంలో చేసిన పరిశోధనకు గాను కొత్తపేటకు చెందిన సుంకిరెడ్డి మాధవరెడ్డి, వెంకటమ్మల కుమారుడు జానారెడ్డికి తమిళనాడులోని అన్నామలై యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. అన్నమలై యూనివర్సిటీ గణిత శాస్త్ర ఆచార్యుడు డాక్టర్ పి. వలసమీ, వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల గణిత శాస్త్ర ఆచార్యుడు డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డిల పర్యవేక్షణలో చేసిన పరిశోధనలను గుర్తించి అన్నామలై యూనివర్సిటీ జానారెడ్డికి ఈ డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన జానారెడ్డి డాక్టరేట్ పట్టా పొందడంపై కుటుంబ సభ్యులు, పట్టనవాసులు, స్నేహితులు, సహా అధ్యాపకులు అభినందనలు తెలిపారు. జానారెడ్డి ప్రస్తుతం హైదరాబాద్ లోని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు.

# మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

### సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 4, మహా:** మున్సిపల్ లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, ఎన్ ఎమ్ఆర్, పిక్స్ డ్ పే కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రెండవ పీఆర్సీలో కనీస వేతనం రూ. 26 వేలు నిర్ణయించి ఇవ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్లు రూ. 21వేల వేతనం ఇవ్వాలని, కార్మికులకి, రెయిన్ కోట్లు, స్వెటర్లు, బట్టలు, చెప్పులు, సకాలంలో ఇవ్వాలని ప్రభుత్వా కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల గురించి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని మున్సిపాలిటీ కార్మికులకి ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి పర్మినెంట్ కార్మికుల గుర్తించాలని, అలాగే కనీస వేతనాలు అమలు చేయాలని, లేనిచో ఆందోళన పోరాటాలు ఉధృతంగా చేయాల్సి ఉంటుంది అని హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గుండె శివకుమార్, జవాన్ నరసింహ, రవి, మైసయ్య, బాబు, వసంత, లక్ష్మమ్మ, పద్మమ్మ మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా రంగ సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కండి

### ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుండె శివకుమార్

**అబ్దుల్లాపూర్ మెట్, మహా:** విద్యా రంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్ధంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుండె శివకుమార్ అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం ఇనాం గూడ బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజీలో నూతన ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అబ్దుల్లాపూర్ మెట్ మండలం ఇనాంగూడలో ఉన్న బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యారంగం సమస్యలపై విద్యార్థులకు అండగా నిలబడతామన్నారు. స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలకై సమరశీల ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని విద్యార్థి నాయకులకు పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజీలో 21 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నామన్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ప్రణయ్, చితేష్ ఉపాధ్యక్షులుగా రిత్విక్, నిఖిల్ సహాయ కార్యదర్శులుగా నితిన్, అఖిల్ తో పాటు 15 మంది సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ఎదుట

# సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా




**ఆదిలాబాద్, మహా:** సమగ్ర శిక్షలోని 18 విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, విద్యాశాఖలో విలీనం చేసి పే స్కేల్ అమలు చేయాలని గత 21 రోజులుగా ఉద్యోగులు వివిధ రకాలుగా సమ్మె నిర్వహిస్తున్నారు. శనివారం ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయానికి వందలాదిగా తరలివచ్చిన ఉద్యోగులు క్యాంపు ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టారు. ప్రభుత్వం తమను రెగ్యులర్ చేయాలని నినాదాలు చేశారు. ఎండలో కింద కూర్చున్న ఉద్యోగులకు ఆఫీస్ సిబ్బంది వాటర్ బాటిళ్ల ద్వారా తాగునీరు అందించారు.




కంది శ్రీనివాసరెడ్డి స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ ఆయనతో ఫోన్‌లో మాట్లాడించడంతో ఉద్యోగులు తమ నిరసనను విరమించారు.

# బాదంపప్పులను అధికంగా తింటున్నారా.. అయితే జాగ్రత్త.. కిడ్నీ స్టోన్స్ వస్తాయట..!

బాదంపప్పులను తినడం వల్ల ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఈ పప్పులను రోజూ నానబెట్టి తినాలని వైద్యులు, పోషకాహార నిపుణులు సూచిస్తుంటారు. మనం బాదం పప్పులను తరచూ స్వీట్లలో తింటుంటాం. అనేక రకాల తీపి వంటకాలను లేదా మసాలా వంటకాలను తయారు చేయడంలోనూ బాదం పప్పును ఉపయోగిస్తుంటాం. బాదం పప్పులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ, ప్రోటీన్లు, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. బాదం పప్పులను తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. హైబీపీ తగ్గుతుంది. క్యాన్సర్ ముప్పు నుంచి మనల్ని ఇవి రక్షిస్తాయి. అందువల్ల తరచూ బాదంపప్పులను ఆహారంలో భాగం చేసుకోవాలి.

**కిడ్నీ స్టోన్స్ వస్తాయి..**

అయితే బాదంపప్పులు ఆరోగ్యకరమే అయినప్పటికీ వీటిని ఎంత తినాలో అంతే తినాలి. మోతాదుకు మించి తింటే అనేక దుష్పరిణామాలు ఎదురవుతాయి. ముఖ్యంగా బాదంపప్పును అధికంగా తినడం



వల్ల కిడ్నీ స్టోన్లు ఏర్పడే అవకాశాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అందువల్ల బాదంపప్పును తినే విషయంలో జాగ్రత్తలను పాటించాలని వారు సూచిస్తున్నారు. ముఖ్యంగా కిడ్నీ స్టోన్లు లేదా కిడ్నీ సమస్యలు ఉన్నవారు ఈ పప్పును తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలని వారు అంటున్నారు. బాదంపప్పులలో ఆగ్జలేట్స్ ఉంటాయి. ఇవి మన శరీరంలోని క్యాల్షియంతో కలిసి కిడ్నీ స్టోన్స్ వచ్చేలా చేస్తాయి. అందువల్ల బాదం పప్పును మోతాదులోనే తినాలి. అధికంగా తింటే కిడ్నీ స్టోన్లు ఏర్పడే అవకాశాలు ఉంటాయి. మన శరీరంలో అధికంగా చేరే ఆగ్జలేట్స్‌ను బయటకు పంపించలేవు. దీంతో కిడ్నీల్లో స్టోన్స్ ఏర్పడుతాయి. బాదంపప్పును మోతాదులో తింటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని సైంటిస్టులు సూచిస్తున్నారు. రోజుకు 7 నుంచి 8 బాదంపప్పులు సరిపోతాయని వారు అంటున్నారు. ఇంతకు మించి తినొద్దని వారు అంటున్నారు. ఇక కిడ్నీ సమస్యలు ఉన్నవారు వీటిని అసలు తినకూడదని, డాక్టర్ సలహా మేరకు తినాలని సూచిస్తున్నారు. ఇక కిడ్నీ స్టోన్స్ సమస్య ఉన్నవారు సోయా ఉత్పత్తులు, చాక్లెట్, ఓట్స్, రాజ్మా, బీట్ రూట్, పాలకూర, టమాటాలను అసలు తినకూడదని డాక్టర్లు చెబుతున్నారు. కిడ్నీ స్టోన్స్ సమస్య ఉన్నవారు రోజుకు 2 నుంచి 3 లీటర్ల నీటిని తాగాల్సి ఉంటుంది. అలాగే ఆహారంలో ఉప్పు తీసుకోవడాన్ని తగ్గించాలి. దీంతో కిడ్నీ స్టోన్లు ఏర్పడే అవకాశాలు తగ్గుతాయి.బాదంపప్పును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు. కానీ పైన చెప్పినట్లుగా వీటిని మోతాదులోనే తినాలి. అప్పుడే ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందేందుకు వీలు ఉంటుందని సైంటిస్టులు చెబుతున్నారు. బాదంపప్పులను తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. అధిక బరువు తగ్గుతారు. శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

## కలెక్టర్

### ఆదిలాబాద్ జిల్లాలో అవగాహన ర్యాలీ

**ఆదిలాబాద్, మహా:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను జిల్లాలో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో దుర్గం ట్రస్టు ఆధ్వర్యంలో పలు త్రీవీలర్ ఫోర్ వీలర్ వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామల దేవి ఉప రవాణా కమిషనర్ రవీందర్ కుమార్ లతో కలిసి రోడ్డు భద్రత పోస్టర్లు, స్టిక్కర్స్ బ్యానర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర భారీ ఆటో ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎస్టీయూ భవన్ వరకు ఈ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఎస్టీయూ భవన్ లో రోడ్డు భద్రత అవగాహన సదస్సును నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, వాహనదారులు, డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పెద్ద సంఖ్యలో హాజరైన విద్యార్థులు, డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీఓ ఎస్ శ్రీనివాస్, ఎంవీఐలు అల్లే శ్రీనివాస్, గట్టు ప్రదీప్, యశ్వంత్ కుమార్, ఏఎంవీఐలు హరిచంద్ర కుమార్, విజయ్ కుమార్, ప్రత్యూష, విద్యాధర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేజ్రీవాల్‌పై మాజీ ఎంపీ పర్వేశ్ వర్మ పోటీ

### ఢిల్లీ ఎన్నికలకు తొలి జాబితాను విడుదల చేసిన బీజేపీ



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ సమరం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఎన్నికల్లో విజయం సాధించేందుకు పార్టీలు తెగ ప్రయత్నం చేస్తున్నాయి. అయితే, తాజాగా బీజేపీ తొలి జాబితాను విడుదల చేసింది. ఎన్నికల్లో పోటీ చేసే 29 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఈ మేరకు ఫస్ట్ లిస్ట్‌ను శనివారం బీజేపీ రిలీజ్ చేసింది. మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు కేజ్రీవాల్ పై మాజీ ఎంపీ పర్వేశ్ వర్మను బరిలోకి దింపింది. అదేవిధంగా ఇటీవలే ఆప్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరిన ఢిల్లీ మాజీ మంత్రి కైలాశ్ గెహ్లాట్ కు కూడా తొలి జాబితాలో అవకాశం దక్కింది. ఆయన బిజ్వాసన్ స్థానం నుంచి పోటీ చేయనున్నారు. కరోల్‌బాగ్ నుంచి దుశ్యంత్ చౌటాలా, రాజౌరీ గార్డెన్ నుంచి మాజిందర్ సింగ్, గాంధీ నగర్ నుంచి అరవిందర్ సింగ్ లవ్లీ పోటీ చేయబోతున్నారు. ఈ మేరకు మొదటి జాబితాలో వారి పేర్లను ప్రకటించింది. దీంతో ఆ అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేస్తూ పోటీకి సిద్ధమవుతున్నారు.

## తమిళనాడులో జల్లికట్టు ప్రారంభం

### ఉత్సాహంగా పాల్గొన్న యువకులు



**చెన్నై:** తమిళనాడులో సంప్రదాయ జల్లికట్టు క్రీడలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పొంగల్ పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి నెలలో జల్లికట్టును నిర్వహిస్తారు. పరుగెత్తే పశువులను పట్టుకుని నిలువరించేందుకు యువకులు ప్రయత్నిస్తారు. అదేవిధంగా గ్రౌండ్‌లో ఎద్దులను లొంగదీసుకుని వాటిపై ఆధిపత్యం చెలాయించేందుకు పోటీపడతారు. ఈ విధంగా ఆ ఎద్దులను లొంగదీసుకున్న వ్యక్తిని విజేతగా ప్రకటిస్తారు. ఈ జల్లికట్టును చూసేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తారు. తాజాగా పుదుక్కోట్టై జిల్లాలో జల్లికట్టు క్రీడలు ఘనంగా ప్రారంభించారు. తచ్చన్‌కురిచి లోనిర్వహించిన ఈ జల్లికట్టు క్రీడలో దిండిగల్, తిరుచ్చి, పుదుక్కోట్టై, మనప్పరై, శివగంగై జిల్లాల నుంచి దాదాపు 600కి పైగా ఎద్దులు జల్లికట్టులో పాల్గొన్నాయి. సుమారు 300 మందికిపైగా యువకులు ఆ ఎద్దులను నిలవరించేందుకు పోటీపడ్డారు.

## సెప్టిక్ ట్యాంక్‌లో జర్నలిస్టు మృతదేహం లభ్యం

### తల, వెన్నుతోపాటు పలు చోట్ల తీవ్ర గాయాలు
### దుస్తుల ద్వారా మృతుడి వివరాలు గుర్తింపు





**ఛత్తీస్ గఢ్:** జవనరి ఒకటో తేదీ నుంచి అదృశ్యమైన ఇండిపెండెంట్ జర్నలిస్టు ముకేశ్ చంద్రాకర్ మృతదేహాన్ని సెప్టిక్ ట్యాంక్‌లో గుర్తించారు. బీజాపూర్‌లోని చాతన్పారా బస్తీలో ఆ జర్నలిస్టు మృతదేహాన్ని వెలికితీశారు. కాంక్రీట్‌తో సీలింగ్ చేసిన సెప్టిక్ ట్యాంక్‌లో మృతదేహాన్ని గుర్తించినట్లు అక్కడి పోలీసులు వెల్లడించారు. అతని శరీరం పూర్తిగా వాచిపోయింది. తల, వెన్నుకు పలు చోట్ల గాయాలయ్యాయి. దుస్తుల ద్వారా అతన్ని గుర్తించారు. ముకేశ్ మొబైల్ లొకేషన్ ఆధారంగా.. అతను చివరిసారిఓ వ్యక్తితో మాట్లాడినట్లు పోలీసులు గుర్తించి, అతడిని ప్రశ్నిస్తున్నారు.

కాగా, ముకేశ్ చంద్రాకర్.. ప్రముఖ ఓ ఛానెల్ కు కాంట్రిబ్యూటింగ్ రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడు. ముకేశ్ రాసిన కథనాలకు అతని మరణం లింకైందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దోషుల్ని త్వరలో పట్టుకుంటామని తెలిపారు. బస్తర్ జంక్షన్ అన్న పేరుతో కూడా ముకేశ్ ఓ యూట్యూబ్ ఛానెల్‌ను నడిపిస్తున్నాడు. ఆ ఛానెల్ కు భారీగానే సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. బస్తర్ ప్రాంతంపై అతను పూర్తి ఫోకస్‌తో వీడియోలు చేస్తుండేవాడు. గతంలో మావోలు కిడ్నాప్ చేసిన సీఆర్పీఎఫ్ కోబ్రా కమాండో రాకేశ్వర్ సింగ్ మన్హాస్‌ను విడిపించడంలో ముకేశ్ కీలక పాత్ర పోషించాడని చెబుతారు. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసులు హైదరాబాద్‌లో ఓ కాంట్రాక్టర్‌ను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

## కమ్మేసిన దట్టమైన పొగమంచు

### విమానాలు, రైళ్ల రాకపోకలకు అంతరాయం

**ఢిల్లీ:** రోజురోజుకు రికార్డు స్థాయిలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో చలి కారణంగా ఉత్తర భారత దేశం తీవ్రంగా వణికిపోతుంది. ఢిల్లీ సహా హర్యానా, రాజస్థాన్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, బీహార్‌తో పాటు పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు అత్యంత దారుణంగా పడిపోతున్నాయి. దీంతో దట్టమైన పొగ మంచు కమ్మేస్తోంది. భారీగా కమ్మేసిన పొగమంచు కారణంగా విమాన, రైలు రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. పొగమంచు కారణంగా ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విజిబిలిజీ సున్నాకు పడిపోయింది. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు రాకపోకలు సాగించే దాదాపు 250 విమానాలు ఆలస్యమయ్యాయి. ఈ నేపథ్యంలో 40 విమానాలను అధికారులు రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించారు. ఈ క్రమంలో ప్రయాణికులకు అడ్వైజరీని జారీ చేశాయి.

కోల్‌కతా విమానాశ్రయంలో కూడా పొగమంచు కారణంగా పలు విమాన సర్వీసులు ఆలస్యం అయ్యాయి. మరో ఐదు విమానాలను రద్దు చేసినట్లు ఫ్లైట్ మానిటరింగ్ ప్లాట్‌ఫాం ఫ్లైట్‌రాడార్ వెల్లడించింది. అమృత్‌సర్, ఆగ్రా, చండీగఢ్, సహా ఉత్తరాదిలోని ఇతర విమానాశ్రయాల్లోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి.



ఆయా విమానాశ్రయాల్లో విజిబిలిటీ జీరోకు పడిపోయింది. ఇటు రైలు సర్వీసులకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. వివిధ ప్రాంతాల నుంచి ఢిల్లీకి వచ్చే పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. దట్టమైన పొగమంచు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నోయిడా, లక్నో, ఢిల్లీ, ఆగ్రా, కర్నాల్, గురుగ్రామ్, ఘజియాబాద్, అమృత్‌సర్, జైపూర్ సహా ఇతర ప్రాంతాల్లోని ప్రధాన నగరాల్లో దృశ్యమానత దారుణంగా పడిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో వాహనదారులు ఇబ్బందులు తప్పడంలేదు.

## గంగూలీ కుమార్తెకు త్రుటిలో తప్పిన ప్రమాదం

### స్వల్ప గాయాలతో బయటపడిన సనా



**కోల్‌కతా:** ప్రముఖ మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ కుమార్తె సనా గంగూలీకి త్రుటిలో ప్రమాదం తప్పింది. బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని డౌమండ్ హార్బర్‌లో శుక్రవారం సనా ప్రయాణిస్తున్న కారును వేగంగా వెళ్తున్న ఓ బస్సు అదుపుతప్పి ఢీకొట్టింది. సనా తన కారులో బెహాలా చౌరస్తాలో వెళ్తుండగా, కోల్‌కతా నుంచి రాయ్‌చక్ వెళ్తున్న బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ఆ సమయంలో సనా డ్రైవర్ పక్క సీట్లో కూర్చున్నారు. అయితే ఈ ప్రమాదం నుంచి సనా, ఆమె డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కారును ఢీకొట్టిన వెంటనే బస్సు అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించగా, కారు డ్రైవర్ దాన్ని వెంబడించి, కొంతదూరం వెళ్లిన తర్వాత ఆ బస్సును అడ్డగించారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

## ఐఐటీ బాంబే కంప్యూటర్ ల్యాబ్‌కు నిప్పు

### కంప్యూటర్లు, ఏసీలు, ప్రాజెక్టర్ ధ్వంసం

ముంబై: మహారాష్ట్రలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీ బాంబేలోని కంప్యూటర్ ల్యాబ్‌కు గుర్తుతెలియని వ్యక్తి నిప్పుపెట్టాడు. ఈ నేపథ్యంలో అందులోని కంప్యూటర్లు, ఏసీలు, ప్రాజెక్టర్, కుర్చీలు కాలిపోయాయి. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. న్యూ ఇయర్ ఈవ్ అయిన డిసెంబర్ 31న ఈ సంఘటన జరిగింది. ఆ రోజు రాత్రి 7 గంటల సమయంలో పొవాయ్‌లోని ఐఐటీ బాంబేలో కంప్యూటర్ ల్యాబ్‌లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించాడు. కిరోసిన్ పోసి ల్యాబ్‌కు నిప్పంటించి పారిపోయాడు.

కాగా, పొగలు, మంటలు గమనించిన సెక్యూరిటీ గార్డు వెంటనే ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు ఫోన్ చేశాడు. దీంతో ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు ఆర్పివేశారు. ఈ సమాచారం తెలుసుకున్న ప్రొఫెసర్ త్యాగరాజన్, కంప్యూటర్ ల్యాబ్ హెడ్ ఏహెచ్ ప్రదీప్ కూడా అక్కడకు చేరుకున్నారు. ల్యాబ్‌లోకి వెళ్లి పరిశీలించారు.

మరోవైపు గుర్తు తెలియని వ్యక్తి ఉద్దేశపూర్వకంగా చేసిన ఈ సంఘటనలో ఆరు కంప్యూటర్లు, రెండు ఏసీలు, ఒక ప్రొజెక్టర్, స్క్రీన్, నాలుగు కుర్చీలు కాలి ధ్వంసమైనట్లు గమనించారు. సుమారు రూ.1.50 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడ్ని గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు.




## లోయలో పడిన ఆర్మీ వాహనం..

### నలుగురు జవాన్లు మృతి

జమ్ము కశ్మీర్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్మీ వాహనం అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు గాయపడ్డట్లు అధికారులు తెలిపారు. బందిపూర్ జిల్లాలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లాలోని సదర్ కూట్ పాయెన్ సమీపంలోని ఓ వంపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. అప్రత్తమైన భద్రతా బలగాలు, పోలీసు సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ జవాన్లను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కశ్మీర్ లోయలో ఇలా ఆర్మీ వాహనాలు ప్రమాదానికి గురి కావడం ఇదేమీ తొలిసారి కాదు. గతేడాది డిసెంబర్ 24వ తేదీన పూంచ్ జిల్లాలో ఆర్మీ వాహనం అదుపుతప్పి 350 అడుగుల లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు సైనికులు మరణించగా.. మరో ఐదుగురు గాయపడ్డారు. ఈ ఘటనలో ఎలాంటి ఉగ్రకోణం లేదని ఆర్మీ స్పష్టం చేసింది. అంతకుముందు నవంబర్ 4న రాజౌరి జిల్లాలో వాహనం స్కిడ్ అయి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఆర్మీ సిబ్బంది ఒకరు ప్రాణాలు కోల్పోయారు.



## నయాగఢ్ అడవుల్లో అరుదైన నల్ల చిరుత



**ఒడిశా:** నయాగఢ్ అడవుల్లో అరుదైన మెలానిస్టిక్ చిరుతపులి సంచరిస్తోంది. నోట్లో కూనను పట్టుకుని తిరుగుతున్న ఆ నల్ల చిరుత కెమెరాకు చిక్కింది. ఈ మేరకు సంబంధిత అధికారులు వివరాలు వెల్లడించారు. అడవిలో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో ఆ చిరుతపులి కదలికలను గుర్తించామని తెలిపారు. దానితోపాటు ఓ పిల్ల కూడా ఉందని చెప్పారు. ఇది ఈ ప్రాంత అద్భుతమైన జీవవైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుందని వారు పేర్కొన్నారు. పర్యావరణ వ్యవస్థకు నల్ల చిరుతలు చాలా ముఖ్యమని వివరించారు. వాటి ఆవాసాలను రక్షించడమనేది అభివృద్ధి చెందుతున్న వన్యప్రాణుల వారసత్వాన్ని నిర్ధారించడమవుతుందని చెప్పారు.

## ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం..

### బాలుడితో కలిసి పారిపోయిన పదేళ్ల బాలిక

అహ్మదాబాద్: పదేళ్ల బాలికకు ఇన్‌స్టాగ్రామ్‌లో బాలుడు పరిచయమయ్యాడు. వీరిద్దరూ ఆన్‌లైన్‌లో ప్రేమించుకున్నారు. ఈ నేపథ్యంలో వారిద్దరూ కలిసి తమ ఇళ్ల నుంచి పారిపోయారు. బాలిక కుటుంబం ఫిర్యాదుతో పోలీసులు వెతికి వారిని పట్టుకున్నారు. వారిద్దరినీ జువైనల్ హోమ్‌కు తరలించారు. గుజరాత్‌లోని ఆరావళి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ధన్సురా గ్రామానికి చెందిన పదేళ్ల బాలిక ఐదో తరగతి చదువుతున్నది. తల్లి మొబైల్ ఫోన్‌లోని ఇన్‌స్టాగ్రామ్‌ను ఆమె వినియోగించింది. మరో గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలుడితో ఆ బాలికకు పరిచయం ఏర్పడింది. దీంతో వీరిద్దరూ ఆన్‌లైన్‌లో ప్రేమించుకున్నారు.

కాగా, డిసెంబర్ 31న ఆ బాలిక, బాలుడు కలిసి తమ స్నేహితుల సహాయంతో ఇళ్ల నుంచి పారిపోయారు. బాలిక కనిపించకపోవడంతో ఆమె తల్లిదండ్రులు ఆందోళన చెందారు. కిడ్నాప్ అయినట్లు అనుమానించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మరోవైపు బాలిక మిస్సింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోషల్ మీడియాలో పరిచయమైన బాలుడితో కలిసి వెళ్లినట్లు గ్రహించారు. వారి ఆచూకీని గుర్తించి పట్టుకున్నారు. వారిద్దరినీ జువైనల్ హోమ్‌కు తరలించారు. బాలిక తల్లి మొబైల్ ఫోన్‌లోని ఇన్‌స్టాగ్రామ్ నుంచి ఆ బాలుడితో ఆమెకు పరిచయమైందని పోలీసులు తెలిపారు. అయితే బాలిక తండ్రికి సోషల్ మీడియా గురించి ఏ మాత్రం అవగాహన లేదని వెల్లడించారు.



## అమెరికా హౌస్ స్పీకర్‌గా మైక్ జాన్సన్

### మద్దతు తెలిపిన ఇద్దరు ప్రతిపక్ష నేతలు

**యూఎస్:** అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ గా ప్రముఖ రిపబ్లికన్ పార్టీకి చెందిన మైక్ జాన్సన్ ఎన్నికయ్యారు. స్పీకర్ పదవికి శుక్రవారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మైక్ జాన్సన్‌కు 218 ఓట్లు అనుకూలంగా వచ్చాయి. 215 ఓట్లు ఆయనకు వ్యతిరేకంగా వచ్చాయి. ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు సైతం ఆయనకే ఓటు వేయడం గమనార్హం. కాగా, స్పీకర్ ఎన్నికల ప్రక్రియ దాదాపు రెండు గంటల పాటు కొనసాగింది. కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం మైక్ జాన్సన్‌కే మద్దతు తెలిపారు. దీంతో ఈ ఎన్నికల్లో జాన్సన్ విజయం సాధించారు. ఆ తరువాత స్పీకర్‌గా మైక్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మైక్ జాన్సన్ మాట్లాడుతూ.. స్పీకర్ గా ఎన్నికవడం తనకు జీవితంలో దక్కిన గొప్ప గౌరవమన్నారు. అమెరికా దేశ చరిత్రలో ఇది ఒక చిరస్మరణీయ సమయమన్నారు. స్పీకర్‌గా ఎన్నికైన మైక్ జాన్సన్‌కు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుభాకాంక్షలు తెలిపారు.



## గన్‌తో కాల్చుకుని సీఐఎస్ఎఫ్ జవాన్ ఆత్మహత్య

**న్యూఢిల్లీ:** ఎయిర్‌పోర్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సీఐఎస్ఎఫ్ (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్) జవాన్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టాయిలెట్‌లోకి వెళ్లి సర్వీస్ గన్‌తో కాల్చుకుని మృతిచెందాడు. గుజరాత్‌లోని సూరత్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. జైపూర్‌కు చెందిన సీఐఎస్ఎఫ్ జవాన్‌గా సూరత్ ఎయిర్ పోర్టులో విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఎయిర్‌పోర్ట్‌లోని టాయిలెట్‌కు వెళ్లాడు. సర్వీస్ రైఫిల్‌తో పొట్టలో కాల్చుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు. ఇది గమనించిన సీఐఎస్ఎఫ్ సిబ్బంది వెంటనే అతడని ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ జవాన్ అప్పటికే మృతిచెందినట్లుగా డాక్టర్లు నిర్ధారించారు. పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎవరెన్ని కుట్రలు చేసినా విజయం మాదే

### మహిళల నిరసనలపై స్పందించిన కేజ్రీవాల్

ఢిల్లీ: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మరోసారి విమర్శలు చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రెండు పార్టీలూ కుమ్మక్కయ్యాయని ఆయన ఆరోపించారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందంటూ ఆ రాష్ట్రానికి చెందిన కొందరు మహిళలు శనివారం కేజ్రీవాల్ నివాసం వద్ద ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ కేజ్రీవాల్, పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసనలపై కేజ్రీవాల్ స్పందించారు. కాంగ్రెస్, బీజేపీపై తీవ్ర స్థాయిలో ఆయన విమర్శలు చేశారు. రెండు పార్టీలూ కావాలనే కూటమిగా ఏర్పడి తమపై దాడి చేస్తున్నాయంటూ కేజ్రీవాల్ ఆరోపించారు. తన నివాసం వద్ద ఆందోళన చేసిన మహిళలు పంజాబ్ రాష్ట్రానికి చెందిన వారు కాదన్నారు. వారంతా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందినవారేనన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా పంజాబ్ ప్రజల మద్దతు తమకే ఉందన్నారు.



### తమళనాడులో
## భారీ పేలుడు

### పేలుడు ధాటికి ఎగిరిపడ్డ కార్మికులు
### ఆరుగురు దుర్మరణం..ఆరు ఇండ్లు ధ్వంసం



**చెన్నై:** తమిళనాడులో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం చెందారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. విరుధునగర్ జిల్లా సత్తూర్ సమీపంలో ఉన్న పటాకుల ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు చోటు చేసుకున్నది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పటాకుల పేలుడు ధాటికి కార్మికులు కొన్ని మీటర్ల దూరం ఎగరిపడ్డారు. సమీపంలోని పలు ఇండ్లు కూడా పూర్తిగా ధ్వంసమయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. ఘటనా స్థలం నుంచి ముగ్గురి మృతదేహాలను వెలికితీసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

### అణు శాస్త్రవేత్త
### రాజగోపాల చిదంబరం
## కన్నుమూత

### సంతాపం తెలుపుతున్న ప్రముఖులు



**ముంబై :** ప్రముఖ అణు శాస్త్రవేత్త డా. రాజగోపాల చిదంబరం కన్నుమూశారు. 88 ఏళ్ల వయసు ఉన్న ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ముంబై జస్‌లోక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. రాజగోపాల చిదంబరం మృతి పట్ల శాస్త్రవేత్తలతోపాటు పలు రంగాల ప్రముఖులు నివాళులర్పిస్తున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నారు. కాగా, అణు శాస్త్రవేత్తగా తన కెరీర్‌ను ప్రారంభించిన చిదంబరం... పొఖ్రాన్1(1975), పొఖ్రాన్2(1998) అణు పరీక్షల్లో కీలకపాత్ర పోషించారు. అణుశక్తి కమిషన్‌కు చైర్మన్‌గా, బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్‌గా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ సెక్రటరీగా కూడా ఆయన సేవలందించారు. ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం రాజగోపాలకు పద్మవిభూషణ్, పద్మశ్రీ పురస్కారాలను అందించింది.

## దీక్షా స్థలిలో ఖరీదైన వాహనం

### సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్
### ప్రశాంత్ కిషోర్ దీక్షపై అనుమానాలు



**బీహార్:** బీహార్ పబ్లిక్ సర్వీసెస్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులకు సంఘీభావంగా జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడైన ప్రశాంత్ కిషోర్ పాట్నాలోని గాంధీ మైదాన్‌లో గాంధీ విగ్రహం వద్ద జనవరి 2 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. పేపర్ లీక్ అయ్యిందన్న ఆరోపణల నేపథ్యంలో అభ్యర్థుల నిరసన మద్దతు తెలుపుతూ ఆయన దీక్ష చేపట్టారు. అయితే, ప్రశాంత్ కిషోర్‌కు చెందిన ఖరీదైన వాహనం ఆ నిరసన ప్రాంతం సమీపంలో పార్క్ చేసి ఉంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో భారీగా వైరల్ అవుతున్నాయి. రూ. కోట్ల విలువైన ఈ వాహనంలో ఇంటికి సంబంధించిన కిచెన్, బెడ్ రూమ్, ఏసీతో సహా అన్ని సౌకర్యాలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ దీక్షపై నెటిజన్స్ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# రెండేండ్ల తర్వాత.. వడ్డీరేట్ల కోతకు వేళాయె!

## రాబోయే ద్రవ్యసమీక్షల్లో కీలక వడ్డీరేట్ల తగ్గింపునకు అవకాశం
## జూన్‌కల్లా రెపోరేటు అర శాతం తగ్గొచ్చన్న అంచనాలు

**న్యూఢిల్లీ :** ఈ ఏడాది ప్రథమార్ధం (జనవరిజూన్)లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను తగ్గించే వీలుందన్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయిప్పుడు. దీంతో రాబోయే మూడు ద్రవ్యసమీక్షలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. జూన్‌కల్లా రెపోరేటు 50 బేసిస్ పాయింట్లు (అర శాతం) తగ్గవచ్చని అమెరికాకు చెందిన బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ జెఫ్రీస్ చెప్తున్నది. దీంతో ఫిబ్రవరి, ఏప్రిల్, జూన్ నెలల్లో ఆర్బీఐ జరిపే ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలపైనే ఇప్పుడు అందరి దృష్టి నెలకొంటున్నది.

**రెండేండ్ల తర్వాత..**

దాదాపు రెండేండ్లుగా రెపో, రివర్స్ రెపో వడ్డీరేట్లను ఆర్బీఐ యథతథంగానే ఉంచుతున్నది. 2023 ఫిబ్రవరిలో చివరిసారిగా వడ్డీరేట్లను సెంట్రల్ బ్యాంక్ సవరించింది. రెపోరేటును గరిష్ఠంగా 6.5 శాతానికి తీసుకెళ్లింది. ఇక అప్పట్నుంచి అది అక్కడే ఉంటున్నది. కరోనా సమయంలో దిగాలు పడిన దేశ జీడీపీని ఉత్సాహపర్చేందుకు వడ్డీరేట్లను బాగా తగ్గించిన ఆర్బీఐ.. ఆ తర్వాత ద్రవ్యోల్బణం అదుపునకు అంతే స్థాయిలో పెంచుకుంటూ పోయింది. ఇప్పటికీ ద్రవ్యోల్బణం గణాంకాలు ఆర్బీఐ ఆమోదయోగ్య స్థాయిని మించే నమోదవుతుండటంతో వరుస ద్రవ్యసమీక్షలను వడ్డీరేట్ల జోలికి వెళ్లకుండానే ముగిస్తూ వచ్చేశారు. అయితే ఇప్పుడు వడ్డీరేట్ల కోతకు వేళైందన్న అభిప్రాయాలు అంతటా వినిపిస్తున్నాయి. పైగా ఆర్బీఐకి కొత్త గవర్నర్‌గా శక్తికాంత దాస్ స్థానంలో సంజయ్ మల్హోత్రా రావడం, ఫిబ్రవరి ద్రవ్యసమీక్ష ఆయన ఆధ్వర్యంలోనే జరుగుతుండటం కూడా ఈసారి మీటింగ్‌పై సహజంగానే అంచనాలు పెరిగాయి.

**సంకేతాలకు తగ్గట్టుగానే..**

గత నెల డిసెంబర్‌లో నిర్వహించిన ద్రవ్యసమీక్షలోనే దాస్.. ఆర్బీఐ ఇన్నాళ్లూ అవలంబిస్తూ వస్తున్న కఠిన ద్రవ్య వైఖరికి గుడ్‌బై చెప్పిందన్న సంకేతాలిచ్చారు. ఇకపై న్యూట్రల్ పాలసీ ఉంటుందని ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో ద్రవ్యోల్బణం, జీడీపీల ఆధారంగా వడ్డీరేట్ల పెంపు, తగ్గింపులుంటాయని స్పష్టం చేశారు. అయితే ఇప్పటికే వడ్డీరేట్లు గరిష్ఠ స్థాయిల్లోనే ఉండటంతో ఇక తగ్గింపు తప్ప, పెంపునకు ఆస్కారం లేదన్న వాదనలున్నాయి. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో కోతలేనన్న అంచనాల్ని వేస్తున్నారు. అదీగాక నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ని 50 బేసిస్ పాయింట్లు గత సమీక్షలోనే తగ్గించారు. ఫలితంగా ఈసారి రెపోరేటు కోతలుండవచ్చని అంటున్నారు.

### ఆటో, రియల్టీ ఒత్తిళ్లు

వడ్డీరేట్లను తగ్గించాలని వాహన, నిర్మాణ రంగాల నుంచి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిళ్లు గతకొంతకాలంగా పెరుగుతున్నాయి. ఈఎంఐల భారంతో రుణగ్రహీతలు, అధిక వడ్డీల భయంతో కొనుగోలుదారులు ఆందోళనలో ఉన్నారని ఆయా రంగాలు చెప్తున్నాయి. ఇక దేశ జీడీపీ వృద్ధిరేటుపై అనుమానాలు పెరుగుతున్న నేపథ్యంలో వడ్డీరేట్లు తగ్గితే ఆయా రంగాలను ప్రోత్సహించినట్టు అవుతుందని ప్రభుత్వ పెద్దలు సైతం భావిస్తున్నారు. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్ల కోతలకే వీలుందన్న అభిప్రాయాలున్నాయి. పైగా ఇబ్బందుల్లో ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)ల వృద్ధికి వడ్డీరేట్లు కలిసొస్తాయని చెప్తున్నారు. మొత్తానికి కొత్త గవర్నర్ అధ్యక్షతన కూర్చునే ద్రవ్య విధాన కమిటీ ఏం నిర్ణయిస్తుందోనన్న టెన్షన్ నెలకొన్నది.





## కరిగిపోతున్న విదేశీ నిల్వలు

**ముంబై :** విదేశీ నిల్వలు క్రమంగా కరిగిపోతున్నాయి. గత నెల చివరి నాటికి భారత్‌లో విదేశీ మారకం నిల్వలు 4.112 బిలియన్ డాలర్లు తరిగిపోయి 640.279 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఈ విషయాన్ని రిజర్వు బ్యాంక్ తన వారాంతపు సమీక్షలో వెల్లడించింది. అంతక్రితం వారంలోనూ రిజర్వులు 8.478 బిలియన్ డాలర్లు తగ్గి 644.391 బిలియన్ డాలర్లకు పడిపోయిన విషయం తెలిసిందే. విదేశీ కరెన్సీ రూపంలోవున్న ఆస్తుల విలువ 4.641 బిలియన్ డాలర్లు తగ్గి 551.921 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. కానీ, పసిడి రిజర్వులు మాత్రం 541 మిలియన్ డాలర్లు ఎగబాకి 66.268 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

# ఎస్బీఐ సరికొత్త డిపాజిట్లు

## హర్ ఘర్ లఖ్‌పతి, ప్యాట్రాన్స్ ప్రారంభం

**న్యూఢిల్లీ :** డిపాజిట్‌దారులను ఆకర్షించేందుకు ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) రెండు సరికొత్త డిపాజిట్ పథకాలను పరిచయం చేసింది. హర్ ఘర్ లఖ్‌పతి, ప్యాట్రాన్స్ పేరిట వీటిని ప్రారంభించినట్టు శుక్రవారం బ్యాంక్ ప్రకటించింది. ఖాతాదారుల ఆర్థిక అవసరాలు ఇంకా సౌకర్యవంతంగా తీరేలా, మరింత విలువతో ఈ నయా స్కీములను రూపొందించింది.

### ప్యాట్రాన్స్

80 ఏండ్లు, ఆపై వయసు కలిగినవారి కోసం ఈ పథకాన్ని ఎస్బీఐ ప్రత్యేకంగా తీసుకొచ్చింది. ఇందులో సీనియర్ సిటిజన్లకు మరింత వడ్డీరేటు లభిస్తుంది. అదనంగా మరో 10 బేసిస్ పాయింట్ల వడ్డీరేటు వర్తిస్తుంది. ప్రస్తుత, కొత్త టర్మ్ డిపాజిట్ కస్టమర్లకు ఈ పథకం అందుబాటులో ఉంటుందని ఎస్బీఐ తెలియజేసింది. ముఖ్యంగా ఎప్పట్నుంచో బ్యాంక్‌తో అనుబంధాన్ని కొనసాగిస్తున్న వృద్ధులకు లాభం చేకూర్చాలనే దీన్ని రూపొందించామని పేర్కొన్నది. కాగా, డిపాజిట్లలో ఎస్బీఐ మార్కెట్ వాటా 23 శాతంగా ఉన్నది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రకటించిన ఈ రెండు డిపాజిట్లతో మార్కెట్‌లో మరింత వాటాను అందిపుచ్చుకుంటామన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఎన్‌ఆర్‌ఈ, ఎన్‌ఆర్‌వో ఖాతాలను తెరిచేందుకు ఎన్నారైల కోసం ఓ ట్యాబ్ ఆధారిత ఎండ్‌టుఎండ్ డిజిటల్ ఆన్‌బోర్డింగ్ ప్రక్రియను ఎస్బీఐ ప్రకటించింది. దేశంలోని అన్ని ఎస్బీఐ శాఖల్లో, ఎంపిక చేసిన కొన్ని విదేశీ కార్యాలయాల్లో ఇది అందుబాటులో ఉంటుందని వివరించింది.

### హర్ ఘర్ లఖ్‌పతి

ఇదో ప్రీ-కాలిక్యులేటెడ్ రికరింగ్ డిపాజిట్ పథకం. లక్ష రూపాయలు, ఆపై మొత్తాలను కస్టమర్లకు అందించేలా ఈ స్కీమును డిజైన్ చేసినట్టు ఓ ప్రకటనలో ఎస్బీఐ స్పష్టం చేసింది. ఈ డిపాజిట్‌తో కస్టమర్ల ఆర్థిక లక్ష్యాలు సులభంగా తీరుతాయని, ఆర్థిక ప్రణాళిక-పొదుపు మరింత ప్రభావవంతంగా ఉంటాయన్నది. ఎఫ్‌డీపై అమల్లో ఉన్న వడ్డీరేట్లే దీనికీ ఉంటాయి. ప్రస్తుతం ఏడాదికిపైగా కాలపరిమితి కలిగిన ఎఫ్‌డీలపై 6.80 శాతం, రెండేండ్లకుపైగా కాలపరిమితి ఎఫ్‌డీపై 7 శాతం, 3-5 ఏండ్ల ఎఫ్‌డీలపై 6.75 శాతం, 5-10 ఏండ్ల ఎఫ్‌డీలపై 6.5 శాతం వడ్డీరేట్లున్నాయి. రికరింగ్ డిపాజిట్ల కనీస కాలపరిమితి సంవత్సరం. గరిష్ఠం 10 ఏండ్లు.

## వీఐ వార్షిక ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ డాటా

ప్రముఖ టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా(వీఐ) తన కస్టమర్లకు శుభవార్తను అందించింది. వార్షిక రీచార్జి ప్లాన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్లాన్ల కింద అన్‌లిమిటెడ్ డాటాను అర్ధరాత్రి నుంచి మధ్యాహ్నం వరకు అందుకోవచ్చునని తెలిపింది. రూ. 3,599, రూ.3,699, రూ.3,799 ప్రీపెయిడ్ ప్లాన్లలో అర్ధరాత్రి 12 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు వరకు అన్‌లిమిటెడ్ డాటాతోపాటు మిగతా సమయంలో రోజువారి 2జీబీ డాటాను కూడా పొందవచ్చునని తెలిపింది. ఈ ప్రత్యేక ప్యాక్‌లు మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కేరళ, బెంగాల్, పంజాబ్, హర్యానా సర్కిళ్లలో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు, సమీప భవిష్యత్తులో మిగతా సర్కిళ్లలో కూడా ఈ ప్లాన్‌ను ప్రవేశపెట్టనున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.



# టీబీఏ అధ్యక్షుడిగా శ్రీధర్‌బాబు



**హైదరాబాద్ :** తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ (టీబీఏ) నూతన అధ్యక్షుడిగా మంత్రి శ్రీధర్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని భారత బ్యాడ్మింటన్ అసోసియేషన్(బీఏఐ) ఉపాధ్యక్షుడు పుల్లెల గోపీచంద్ శుక్రవారం అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.

# సామ్ కాన్‌స్టస్-బుమ్రా వివాదంపై స్పందించిన రోహిత్ శర్మ..!



సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టెస్టు మ్యాచ్‌లో తొలిరోజు సామ్ కాన్‌స్టాస్, ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా వివాదంపై రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. ఏ కారణం లేకుండా ఆటగాళ్లు గొడవకు దిగడం తగదని చెప్పాడు. మెల్‌బోర్న్‌లో జరిగిన నాల్గో టెస్టులో బుమ్రాకాన్‌స్టాస్ మధ్య పోటీ కనిపించింది. ఆస్ట్రేలియా యువ బ్యాట్స్‌మెన్ కాన్‌స్టాస్.. బుమ్రా బౌలింగ్‌కు కాస్త దూకుడు ప్రదర్శించాడు. రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా బౌలింగ్‌లోనే కాన్‌స్టాస్ అవుట్ అయ్యాడు.

**సిడ్నీలో ఏం జరిగిందంటే..**

ఐదో టెస్టు తొలిరోజు ఆటముగిసేందుకు చివరి ఓవర్‌లో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ సమయంలో బుమ్రా తన మూడో ఓవర్‌లో ఐదు బంతిని వేయడానికి రన్ అప్ తీసుకుంటుండగా.. బ్యాట్స్‌మెన్ ఖవాజా బ్యాటింగ్‌కు సిద్ధంగా లేకపోవడంతో బుమ్రా అసంతృప్తి వ్యక్తం చేశాడు. మరో ఎండ్‌లో ఉన్న కాన్‌స్టాస్ బుమ్రా వైపు చూస్తూ ఏదో గొణుగుతూ కనిపించాడు. దాంతో బుమ్రా ఆగ్రహం వ్యక్తం చేస్తూ అతని వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా.. అంపైర్ జోక్యం చేసుకొని కాన్‌స్టాస్‌ను బుమ్రా వద్దకు రాకుండా అడ్డుకున్నాడు. దాన్ని చూసిన ప్రేక్షకులు పెద్ద ఎత్తున కేకలు వేశారు. దాంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.

**ఆటగాళ్లను వెనకేసుకువచ్చిన రోహిత్..**

భారత ఆటగాళ్ల దృష్టి తమ పనిపైనే ఉందని రోహిత్ పేర్కొన్నాడు. ఐదు టెస్టు రెండోరోజు లంచ్ సమయంలో రోహిత్ బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడుతూ ఆస్ట్రేలియా ఆటగాళ్లు ప్రశాంతంగా ఉంటే.. తమ ఆటగాళ్లు సైతం ప్రశాంతంగా ఉంటారన్నారు. వారిని రెచ్చగొడితే ప్రశాంతంగా ఉండరని స్పష్టం చేశాడు. ఇక బుమ్రాపై రోహిత్ ప్రశంసలు కురిపించాడు. ఆటపై అతనికి మంచి ఆలోచన ఉందని.. తన బౌలింగ్‌తో మిగతా వారికి ఆదర్శంగా నిలిచాడని తెలిపాడు. అతన్ని 11 సంవత్సరాలుగా గమనిస్తున్నానని.. అప్పటికీ.. ఇప్పటికీ గ్రాఫ్ ఎంతో పెరిగిందని చెప్పాడు. బుమ్రా తమ బలమని.. ఇందులో ఎలాంటి సందేహం లేదని తెలిపాడు.



# నాయర్ నయా రికార్డు

## లిస్ట్ 'ఏ' క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన

**విజయనగరం :** విదర్భ స్టార్ క్రికెటర్ కరణ్ నాయర్(101 బంతుల్లో 112, 11ఫోర్లు, 2సిక్స్‌లు) సూపర్ సెంచరీతో సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఔట్ కాకుండా అత్యధిక పరుగులు(542) పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా నాయర్ నయా ఫీట్ నెలకొల్పాడు. దీంతో న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ జేమ్స్ ఫ్రాంక్లిన్(527) నెలకొల్పిన రికార్డును నాయర్ తాజాగా తుడిచిపెట్టాడు. విజయ్ హజారే వన్డే టోర్నీలో శుక్రవారం ఉత్తరప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ ద్వారా ఈ స్టార్ బ్యాటర్ ఘనత అందుకున్నాడు. నాయర్‌తో పాటు యశ్ రాథోడ్(138) సెంచరీ చేయడంతో విదర్భ 8 వికెట్ల తేడాతో యూపీపై గెలిచింది. అయితే తొలుత యూపీ 50 ఓవర్లలో 3078 స్కోరు చేసింది. సమీర్ రిజ్వి(105), మాధవ్ కౌశిక్(41), ప్రియమ్ గార్గ్(34), శివమ్ మావి(33 నాటౌట్) రాణించారు.

# మరో స్టార్ జంట విడాకులు..?

## ఇన్‌స్టాలో ఒకరినొకరు అన్‌ఫాలో..!



భారత క్రికెట్ టీమ్‌లో మరో జంట విడాకులకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సోషల్ మీడియాలో రీల్స్‌తో ఫ్యాన్స్‌ను అలరిస్తున్న భారత స్టార్ స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్ - ధనశ్రీ వర్మ జంట విడాకులు తీసుకోబోతోందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ రూమర్స్ నేపథ్యంలో తాజాగా ఈ జంట ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

అంతేకాదు ధనశ్రీతో ఉన్న ఫొటోలను కూడా చాహల్ తొలగించాడు. మరోవైపు ఈ జంట విడిపోవడానికి నిర్ణయించుకున్నట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. త్వరలోనే విడాకులు తీసుకోబోతున్నారంటూ తెలిపాయి. అందుకు ఖచ్చితమైన కారణాలు మాత్రం చెప్పలేదు. విడాకులు అధికారికం కావడానికి మరికొంత సమయం పట్టొచ్చని పేర్కొన్నారు. చాహల్.. దంత వైద్యురాలైన ధనశ్రీ 2020 డిసెంబర్ 22న పెండ్లి చేసుకున్నారు. కొరియోగ్రాఫర్‌గా, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకుంది ధనశ్రీ. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ ఇన్‌స్టాలో రీల్స్ చేస్తూ ఫ్యాన్స్‌ను అలరిస్తూనే ఉన్నారు. అయితే, ఇటీవలే ధనశ్రీ తన పేరు నుంచి 'చాహల్' నేమ్‌ను తీసేయడంతో ఈ జంట విడాకులు తీసుకోబోతోందంటూ పుకార్లు వ్యాపించాయి. ఆ తర్వాత చాహల్ సైతం 'న్యూలైఫ్ లోడెడ్' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో రాసుకొచ్చాడు. దీంతో వీరు విడాకులు తీసుకోవడం ఖాయం అని ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే వీరు తమ సోషల్ మీడియా ఖాతాలో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడంతో ఆ వార్తలకు మరింత ఆజ్యం పోసినట్లైంది. ఈ విడాకుల వార్తలపై క్లారిటీ రావాలంటే మరికొన్నిరోజులు ఆగాల్సిందే.

# సామ్ కాన్‌స్టస్ బుమ్రా వివాదంపై స్పందించిన రోహిత్ శర్మ..!

సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టెస్టు మ్యాచ్‌లో తొలిరోజు సామ్ కాన్‌స్టాస్, ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా వివాదంపై రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. ఏ కారణం లేకుండా ఆటగాళ్లు గొడవకు దిగడం తగదని చెప్పాడు. మెల్‌బోర్న్‌లో జరిగిన నాల్గో టెస్టులో బుమ్రాకాన్‌స్టాస్ మధ్య పోటీ కనిపించింది. ఆస్ట్రేలియా యువ బ్యాట్స్‌మెన్ కాన్‌స్టాస్.. బుమ్రా బౌలింగ్‌కు కాస్త దూకుడు ప్రదర్శించాడు. రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా బౌలింగ్‌లోనే కాన్‌స్టాస్ అవుట్ అయ్యాడు.

**సిడ్నీలో ఏం జరిగిందంటే..**

ఐదో టెస్టు తొలిరోజు ఆటముగిసేందుకు చివరి ఓవర్‌లో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ సమయంలో బుమ్రా తన మూడో ఓవర్‌లో ఐదు బంతిని వేయడానికి రన్ అప్ తీసుకుంటుండగా.. బ్యాట్స్‌మెన్ ఖవాజా బ్యాటింగ్‌కు సిద్ధంగా లేకపోవడంతో బుమ్రా అసంతృప్తి వ్యక్తం చేశాడు. మరో ఎండ్‌లో ఉన్న కాన్‌స్టాస్ బుమ్రా వైపు చూస్తూ ఏదో గొణుగుతూ కనిపించాడు. దాంతో బుమ్రా ఆగ్రహం వ్యక్తం చేస్తూ అతని వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా.. అంపైర్ జోక్యం చేసుకొని కాన్‌స్టాస్‌ను బుమ్రా వద్దకు రాకుండా అడ్డుకున్నాడు. దాన్ని చూసిన ప్రేక్షకులు పెద్ద ఎత్తున కేకలు వేశారు. దాంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.

**ఆటగాళ్లను వెనకేసుకువచ్చిన రోహిత్..**

భారత ఆటగాళ్ల దృష్టి తమ పనిపైనే ఉందని రోహిత్ పేర్కొన్నాడు. ఐదు టెస్టు రెండోరోజు లంచ్ సమయంలో రోహిత్ బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడుతూ ఆస్ట్రేలియా ఆటగాళ్లు ప్రశాంతంగా ఉంటే.. తమ ఆటగాళ్లు సైతం ప్రశాంతంగా ఉంటారన్నారు. వారిని రెచ్చగొడితే ప్రశాంతంగా ఉండరని స్పష్టం చేశాడు. ఇక బుమ్రాపై రోహిత్ ప్రశంసలు కురిపించాడు. ఆటపై అతనికి మంచి ఆలోచన ఉందని.. తన బౌలింగ్‌తో మిగతా వారికి ఆదర్శంగా నిలిచాడని తెలిపాడు. అతన్ని 11 సంవత్సరాలుగా గమనిస్తున్నానని.. అప్పటికీ.. ఇప్పటికీ గ్రాఫ్ ఎంతో పెరిగిందని చెప్పాడు. బుమ్రా తమ బలమని.. ఇందులో ఎలాంటి సందేహం లేదని తెలిపాడు.





## ఆర్‌సీ16 సెట్స్‌లో జాయిన్ అయిన

# మున్నాభయ్యా..!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం రామ్ చరణ్ 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఆర్‌సీ16 అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ స్టార్ట్ అవ్వగా.. మైసూర్‌లో రామ్ చరణ్‌పై కీలకమైన సన్నివేశాలు తెరకెక్కించారు మేకర్స్. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు 'మీర్జాపూర్' వెబ్ సిరీస్‌లో మున్నాభాయ్యగా నటించిన దివ్యేందు శర్మ నటిస్తున్నట్లు చిత్రబృందం ఇంతకుముందే ప్రకటించింది. ఇదిలావుంటే తాజాగా ఆర్‌సీ16 షూటింగ్ సెట్స్‌లో మున్నాభాయ్య జాయిన్ అయినట్లు తెలుస్తుంది. షూటింగ్ సెట్స్‌లో దివ్యేందు శర్మతో బుచ్చిబాబు దిగిన ఫొటోలను చిత్రబృందం తాజాగా పంచుకుంది. ఇందులో కమెడియన్ నవీన్ కూడా ఉన్నాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. మైత్రీమూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌లో కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. జాన్వీ కపూర్ కథానాయికగా చేస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించబోతున్నాడు.

## సంక్రాంతి కలిసొచ్చింది..

### ఆ క్యారెక్టర్‌లో నటించాలన్నది నా డ్రీమ్: మీనాక్షి చౌదరి



'పోలీస్ క్యారెక్టర్‌లో నటించాలన్నది నా డ్రీమ్. ఎప్పటి నుంచో అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. కెరీర్ ఆరంభంలోనే ఇలాంటి పాత్ర లభించడం ఆనందంగా ఉంది' అని చెప్పింది మీనాక్షి చౌదరి. అనతికాలంలోనే తెలుగు అగ్ర కథానాయికల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ నటించిన తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. వెంకటేష్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఈ సందర్భంగా శుక్రవారం మీనాక్షి చౌదరి పాత్రికేయులతో మాట్లాడింది. తాను ఇప్పటివరకు కామెడీ జోనర్ సినిమా చేయలేదని, తొలిసారి ఈ తరహా పాత్రలో నటించడం కొత్త అనుభూతినిచ్చిందని తెలిపింది. ఇందులో తాను యాక్షన్ సీక్వెన్స్ కూడా చేశానని, ఆ ఎపిసోడ్స్‌ను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారని చెప్పింది. 'పోలీస్ పాత్ర కోసం ఎలాంటి రిఫరెన్స్ తీసుకోలేదు. మా నాన్న ఆర్మీ ఆఫీసర్ కాబట్టి వారి బాడీ లాంగ్వేజ్, మేనరిజమ్స్ మీద అవగాహన ఉంది. నేను కూడా లేడీ పోలీసుల తాలూకు కొన్ని విషయాలను సేకరించాను' అని చెప్పింది. వెంకటేష్ వంటి సీనియర్ నటుడితో కలిసి నటించడం ఆనందంగా ఉందని, ఆయన ఎప్పుడూ ప్రశాంతగా కనిపిస్తారని, కామెడీ టైమింగ్ అద్భుతంగా ఉంటుందని మీనాక్షి చౌదరి పేర్కొంది. గత ఏడాది సంక్రాంతికి 'గుంటూరు కారం'తో ప్రేక్షకుల్ని పలకరించానని, ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం'లో భాగమయ్యానని, ఈ పండగ తనకు కలిసొచ్చిందని ఆనందం వ్యక్తం చేసింది. ప్రస్తుతం నవీన్ పొలిశెట్టితో ఓ సినిమా చేస్తున్నానని, మరో రెండు చిత్రాలను త్వరలో ప్రకటిస్తానని మీనాక్షి చౌదరి తెలిపింది.

# ఎటెల్లాలో అర్థంకాక..?



కథానాయిక రుక్మిణి వసంత్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వార్త ఒకటి శాండిల్‌వుడ్‌లో బాగా హల్‌చల్ చేస్తున్నది. వివరాల్లో కెళ్తే.. ఈ ముద్దుగుమ్మ ఇటీవలే ఎన్టీఆర్‌ప్రశాంత్‌నీల్ సినిమాకు సంబంధించిన అగ్రిమెంట్‌లో సంతకం చేసింది. తమ సినిమా పూర్తయ్యేంతవరకు మరో సినిమా చేయకూడదని ఒప్పందం సారాంశం. ఇదిలావుంటే.. దీనికంటే ముందే 'కాంతార2'కు కూడా సైన్ చేసింది. ఈ సినిమా అయ్యేంతవరకూ మరో సినిమా చేయకూడదని రిషబ్‌శెట్టి ఒప్పందం. దానిక్కూడా ఓకే అనేసి, అడ్వాన్స్ అందుకుంది. ఈ రెండు సినిమాలకే కాక, చిన్నాచితకా సినిమాలక్కూడా ఓకే చెప్పిందట. ఈ సినిమాలన్నీ ఈ ఏడాదే షూటింగ్స్ జరుపుకోనున్నాయి. దాంతో తీసుకున్న డబ్బుల్ని వెనక్కి ఇవ్వలేక, ఎటెల్లాలో అర్థం కాక, బోనులో చిక్కుకున్న ఎలుకలా ఉక్కిరిబిక్కిరి అవుతున్నదట ఈ అందాల భామ. ఓ ప్లానింగ్ లేకుండా అగ్రిమెంట్లపై సంతకాలు చేసినందుకుఈ ముద్దుగుమ్మపై కోపంగా ఉన్నారట. మరి ఈ సమస్యల నుంచి రుక్మిణి ఎలా బయటపడుతుందో చూడాలి. ప్రస్తుతం ఈ వార్త కర్ణాటక సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నది.

# హృతిక్ సినిమాలో ఎన్టీఆర్‌తో ఎన్టీఆర్ వార్?





ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్‌లో 'వార్ 2' చేస్తున్న విషయం తెలిసిందే. హృతిక్ రోషన్‌తో కలిసి ఆయన నటిస్తున్న ఈ చిత్రాన్ని అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. ఇదిలావుంటే.. ఈ సినిమాపై బీటౌన్‌లో ఆసక్తికరమైన ఓ వార్త చక్కర్లు కొడుతున్నది. వివరాల్లోకెళ్తే.. ఈ సినిమాలో తారక్ ద్విపాత్రాభినయం చేస్తున్నారట. ఎన్టీఆర్ రెండు పాత్రలూ ఒకదానితో ఒకటి పోరాడతాయని తెలుస్తున్నది. ఈ కథలో ఇదే హైలైట్ అని సమాచారం. కథ రీత్యా ఇందులో హృతిక్ కంటే ఎన్టీఆర్‌కే ఎక్కువ ప్రాధానత్య ఉంటుందని బాలీవుడ్ కోడై కూస్తున్నది. అయితే.. బాలీవుడ్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాలో తమ హీరోని తక్కువ చేసుకోవడం జరిగే పని కాదని, అలాగని తెలుగు రాష్ట్రాల్లో తారక్ వల్ల వచ్చే భారీ బిజినెస్‌ని కూడా తక్కువ అంచనా వేయకూడదని బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇందులో నిజానిజాలు తెలియాలంటే ఈ ఏడాది ఆగస్ట్ 14 దాకా ఆగాల్సిందే.

# ఆసుపత్రిలో చేరిన కియారా అద్వానీ..?



బాలీవుడ్ నటి కియారా అద్వానీ అనారోగ్యం కారణంగా ముంబైలోని ఆసుపత్రిలో చేరినట్లు ఉదయం నుంచి వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను ఆమె ప్రతినిధి ఖండించారు. కియారా అద్వానీ ఏ ఆసుపత్రిలో చేరలేదని.. ఆమె ఆరోగ్యంగానే ఉందని బిజీ షెడ్యూల్ కారణంగా విశ్రాంతి తీసుకోవాలని అనుకుందని అంతే తప్ప సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు ఫేక్ అని తెలిపారు. కియారా అద్వానీ నటిస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. రామ్ చరణ్ కథానాయకుడిగా.. నటిస్తున్న ఈ సినిమాకు శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. దాదాపు 3 ఏండ్లకు పైగా షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది కియారా. రీసెంట్‌గా ఆరోగ్యం బాలేక గేమ్ ఛేంజర్ ట్రైలర్ ఈవెంట్‌కి కూడా రాలేదు ఈ అమ్మడు. ముంబై ప్రమోషన్స్‌లో పాల్గొంటున్న ఈ అమ్మడు ప్రస్తుతం విశ్రాంతి తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. దిల్ రాజు నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, నాజర్, ప్రకాష్ రాజ్, సునీల్, జయరామ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న జాన్వీ కపూర్..



అలనాటి అందాల తార శ్రీదేవి తనయ, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు దైవభక్తి ఎక్కువన్న విషయం తెలిసిందే. ఖాళీ సమయం దొరుకుతే చాలు తిరుమలలో వాలిపోతుంటుంది. ముఖ్యంగా పుట్టినరోజు, సినిమా రిలీజ్‌లు, పండుగలు వంటి ప్రత్యేక సందర్భాల్లో వెంకన్న ఆశీస్సుల కోసం తిరుమల కొండకు వెళ్తుంటుంది. స్నేహితులు, బంధువులతో కలిసి ఏడుకొండలవాడిని దర్శించుకుంటుంది. తాజాగా ఇవాళ కూడా జాన్వీ వెంకన్నను దర్శించుకుంది. కొత్త ఏడాది సందర్భంగా స్నేహితుడు శిఖర్ పహారియాతో కలిసి శనివారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొంది. ఆలయానికి చేరుకున్న జాన్వీ కపూర్‌కు తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనం సందర్భంగా జాన్వీ కపూర్ సంప్రదాయ లంగాఓనీలో ఎంతో అందంగా కనిపించింది. తిరుమల విజిట్‌కు సంబంధించిన ఫొటోలను జాన్వీ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. అందులో తిరుమల లడ్డూను తింటున్న ఫొటో ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com